తెలుగు దినపత్రిక
# సిరి
People's Voice
వార్త పత్రిక
RNI TG TEL/ 26/A0381
17-10-2026
శనివారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 249
PUBLISHED FROM HYDERABAD పేజీలు- 8 వెల:రూ.4 /–



## తెలంగాణకే ప్రత్యేకమైన పూల పండుగ
# బతుకమ్మ

పూలను ఓ ఆకారంగా పేర్చి దేవుడిగా పూజించడం అనేది ప్రపంచంలో ఎక్కడ కనిపించదు. ఒక్క తెలంగాణలో మాత్రం బతుకమ్మ పేరుతో పూలను పూజించే సంప్రదాయం తరతరాలుగా కొనసాగుతోంది. తెలంగాణలోని ప్రతీ ఆడపడుచు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే బతుకమ్మ పండుగ రానే వచ్చింది. యువతులు, ముత్తైదువులు ఆడుతూ పాడుతూ చూపరులను అలరించే అరుదైన వేడుక ఈ బతుకమ్మ పండగ. మహాలయ అమవాస్యతో ప్రారంభమై 9 రోజుల పాటు వైభవంగా సాగే ఈ పండగ శనివారం ప్రారంభంకానుంది.



## ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి
# విద్యుత్ డిమాండ్!

- 20,003 మెగావాట్లకు చేరిన భారం
- ఎల్‌నినో ఎండల వేడికి ఉక్కిరిబిక్కిరి అవుతున్న రాష్ట్రం
- గత ఏడాది గరిష్ఠ డిమాండ్ 18,548 మెగావాట్లు..
- తాజాగా మరో 1,455 మెగావాట్లు అదనం
- అక్టోబర్ 15న రాష్ట్రవ్యాప్తంగా 334.54 మిలియన్ యూనిట్లకు చేరిన వినియోగం
- భూగర్భ జలాలు అడుగంటి వ్యవసాయ బోరుబాట్లపై పెరిగిన భారం
- పొలాల బాటలో విద్యుత్ అధికారులు..
- రైతుల సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయి పరిశీలన

**తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 16 (సిరి న్యూస్):**
రాష్ట్రంలో అక్టోబర్ నెలలోనే అసలైన వేసవిని తలపించే రీతిలో ఎండలు మండిపోతున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు కురవక పోవడం, ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరుగుతుండటంతో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం ఊహించని స్థాయికి ఎగబాకింది. అటు వ్యవసాయ అవసరాల కోసం బోరుబాట్ల వినియోగం పెరగడం, ఇటు గృహాలు, వాణిజ్య, ఐటీ మరియు పారిశ్రామిక రంగాల్లో శీతలీకరణ పరికరాల వాడకం విపరీతంగా పెరగడంతో డిస్కంలపై భారం అంతకంతకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ విద్యుత్ రంగ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా అక్టోబర్ 15న ఉదయం 10:29 గంటలకు రాష్ట్రవ్యాప్త గరిష్ఠ విద్యుత్ డిమాండ్ ఏకంగా 20,003 మెగావాట్లకు చేరుకుని సరికొత్త ఆల్‌టైమ్ రికార్డు సృష్టించింది. గత ఆర్థిక సంవత్సరంలో నమోదైన 18,548 మెగావాట్ల గరిష్ఠ డిమాండ్‌తో పోలిస్తే ఇది 1,455 మెగావాట్లు అధికం కావడం ప్రస్తుత సంక్షోభ తీవ్రతకు అద్దం పడుతోంది. అదే రోజు రాష్ట్రవ్యాప్త విద్యుత్ వినియోగం 334.54 మిలియన్ యూనిట్లకు తాకింది. అక్టోబర్ 1 నుంచి 15వ తేదీ వరకు సగటు గరిష్ఠ డిమాండ్ 19,289 మెగావాట్లుగా, రోజువారీ వినియోగం 321.34 ఎంయూగా నమోదైంది.

**టీజీఎస్పీడీసీఎల్, భాగ్యనగరంలోనూ విపరీతమైన భారం**
టీజీఎస్పీడీసీఎల్ పరిధిలోనూ విద్యుత్ వినియోగం రికార్డులు సృష్టిస్తోంది. మిగతా 2వ పేజీలో..

## హ్యుందాయ్ ప్లాంట్ ఏర్పాటు చేయండి

- సంస్థ యాజమాన్యానికి సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు
- జహీరాబాద్‌లో రూ.8,528 కోట్లతో గ్లోబల్ ఆర్అండ్‌డీ కేంద్రం-
- పెండింగ్ అనుమతులను వెంటనే పూర్తి చేయాలి

**హైదరాబాద్, అక్టోబర్ 16 (సిరి న్యూస్):**
తెలంగాణను కార్ల తయారీకి అనువైన ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో హ్యుందాయ్ కార్ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని ఆ సంస్థ యాజమాన్యాన్ని కోరారు. రాష్ట్రంలో తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు అన్ని రకాల సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. జహీరాబాద్‌లో ఏర్పాటు చేయనున్న హ్యుందాయ్ గ్లోబల్ ఆర్అండ్‌డీ కేంద్రానికి సంబంధించిన పెండింగ్ అనుమతులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను మిగతా 2వ పేజీలో..





## ఈఎంఐ సీఎం రేవంత్ రెడ్డి

- అధిష్ఠానానికి ఈఎంఐలు కట్టకపోతే పదవి నిలవదు
- విద్యుత్, సాగునీటి సంక్షోభాలకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం
- ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు
- సంక్షోభాన్ని సృష్టించి బొగ్గు కొంటామంటూ నాటకాలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

3

## 'సహకార' ఎన్నికల కోసం ఒత్తిడి తేవాలి

3

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

- కర్ణాటక పరిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్‌బాబు ఆహ్వానం
- బెంగళూరులో 'ఇన్వెస్ట్ తెలంగాణ' రోడ్‌షో
- 2047 నాటికి $3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమన్న మంత్రి

2





## మూడు నెలల్లోగా రోహిత్ వేముల బిల్లు ముసాయిదా

- విద్యార్థుల హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యం
- ఎస్సీల అభివృద్ధి శాఖ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు
- న్యాయ, విద్యా, హోం శాఖలు, యూజీసీ భాగస్వామ్యంతో కసరత్తు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, అక్టోబర్ 16:**
ప్రతిపాదిత 'రోహిత్ వేముల తెలంగాణ బిల్లు'కు సంబంధించిన ప్రాథమిక ముసాయిదాను మూడు నెలల్లోగా సిద్ధం చేసి సీనియర్ సివిల్ సర్వెంట్ల కమిటీ (సీఎస్‌సీ)కి సమర్పించాలని మిగతా 2వ పేజీలో..



5

విద్యుత్ సరఫరా చేయలేని
## అసమర్థ ప్రభుత్వం

- నష్టపోయిన రైతులను ఆర్థికంగా ఆదుకోవాలి ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి

## ఆక్రమణదారుల నుంచి ప్రభుత్వ భూమికి విముక్తి




6

## మోదీకి వ్యతిరేకంగా విద్రోహ శక్తుల కుట్రలు



- కాంగ్రెస్‌ది బ్లాక్‌మెయిల్, దిగజారుడు రాజకీయం
- అజిత్ దోవల్ వంటి వారిని రాజకీయాల్లోకి లాగడం దుర్మార్గం
- 'సర్'పై ప్రాథమిక పరిజ్ఞానం లేని రాహుల్
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం

2

## కరువు నివారణలో సీఎం అట్టర్ ఫ్లాప్

- రేవంత్ అవగాహనా రాహిత్యంతోనే సమస్య
- రైతు కూలీలకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలి
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

3

## యాదాద్రి'కి 'మహానది' బొగ్గు కేటాయించాలి



- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో మంత్రి తుమ్మల భేటీ
- రాష్ట్ర అభివృద్ధి పనులపై వినతిపత్రాలు అందజేత

**హైదరాబాద్, అక్టోబర్ 16 (సిరి న్యూస్) :**
యాదాద్రి థర్మల్ ప్లాంట్‌కు ముఖ్యమంత్రి కోరిన విధంగా మహానది కోల్‌ఫీల్డ్స్ నుంచి బొగ్గు కేటాయించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో కేంద్ర మంత్రితో ఆయన మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో మిగతా 2వ పేజీలో..

## జీవన సౌందర్యాన్ని చాటే పండుగ బతుకమ్మ

- మహిళా జర్నలిస్టులతో బతుకమ్మ ఆడిన మంత్రి సీతక్క




2

## పోలీస్ యూనిఫామ్ లో డ్యాన్స్ చేస్తే చర్యలు

- ప్రైవేట్ ఈవెంట్లలో ఖాకీ దుస్తుల్లో పాల్గొనడం క్రమశిక్షణా రాహిత్యమే
- పోలీసు శాఖ క్రమశిక్షణ, గౌరవాన్ని కాపాడాలి
- డీజీపీ ఆనంద్ హెచ్చరిక

2



# కేటీఆర్ లేఖకు రేవంత్ కౌంటర్ అటాక్!

**హైదరాబాద్, అక్టోబర్ 16:**
తెలంగాణలో అధికార, ప్రతిపక్షాల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు రాజకీయ వేడిని పెంచుతున్నాయి. ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలతో బీఆర్ఎస్ దాడి చేస్తుండగా, వాటిని తిప్పికొట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదురుదాడికి దిగుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు బొగ్గు దిగుమతులు, సింగరేణి వ్యవహారాలతో పాటు కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి సరఫరా అంశాలను తెరపైకి తెస్తూ ప్రతిపక్షాన్ని ప్రశ్నిస్తున్నారు.

**యాదాద్రి బొగ్గు ఒప్పందాలపై వాదోపవాదాలు**

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు విదేశాల నుంచి బొగ్గు దిగుమతి చేసుకునే వ్యవహారంలో అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఈ అంశంపై విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. దీనిపై స్పందించిన సీఎం.. కేసీఆర్ హయాంలోనే 2016లో దిగుమతి బొగ్గుకు సంబంధించి ఒప్పందం జరిగిందని పేర్కొంటూ పత్రాలను బయటపెట్టారు యాదాద్రి ప్లాంట్‌కు అవసరమైన 14 మిలియన్ టన్నుల బొగ్గులో ఏడు మిలియన్ టన్నులను దిగుమతి చేసుకునేలా 2016 డిసెంబర్ 9న ఎంఎస్‌పీసీతో ఒప్పందం చేసుకున్నారని ప్రభుత్వం వెల్లడించింది. దిగుమతి బొగ్గు సరఫరా విషయమై అప్పట్లోనే రైల్వే శాఖకు లేఖ రాసినట్లు పేర్కొంది. ఈ వ్యవహారంలో ఏ విచారణకైనా సిద్ధమని, ఏ తరహా విచారణ కావాలో చెప్పాలని రేవంత్ రెడ్డి కేటీఆర్‌కు సవాల్ విసిరారు.

**విద్యుత్ ఉత్పత్తి వ్యయంపై ప్రభుత్వ లెక్కలు**

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం, విద్యుత్ ఉత్పత్తి వ్యయంపైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నలు లేవనెత్తుతోంది. మణుగూరు ప్రాంతంలో ప్లాంట్ నిర్మించి ఉంటే ఉత్పత్తి వ్యయం తగ్గేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి విద్యుత్ డిమాండ్!

**మొదటిపేజీ తరువాయి**

అక్టోబర్ 15న ఎస్పీడీసీఎల్ పరిధిలో 12,281 మెగావాట్ల గరిష్ఠ డిమాండ్ నమోదు కాగా, రోజువారీ వినియోగం 228.14 మిలియన్ యూనిట్లకు చేరింది. గత ఏడాది ఇదే రోజులతో పోలిస్తే వినియోగం గణనీయంగా పెరిగింది. ఇక తెలంగాణ రాజధాని హైదరాబాద్ పరిధిలో ఎండల ఉక్కపోత తీవ్రత కారణంగా అక్టోబర్ 15న సాయంత్రం 6:19 గంటలకు రికార్డు స్థాయిలో 4,220 మెగావాట్ల గరిష్ఠ డిమాండ్ నమోదైంది. అక్టోబర్ 9 నాటికి నగరంలో రోజువారీ వినియోగం 88.22 మిలియన్ యూనిట్లకు చేరింది. గత ఏడాది అక్టోబర్‌లో నమోదైన 3,552 మెగావాట్లతో పోలిస్తే నగరంలో కరెంట్ వాడకం అసాధారణంగా పెరిగింది. అపార్ట్‌మెంట్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, ఐటీ క్యాంపస్‌లలో ఏసీలు, కూలర్ల వాడకం పెరగడమే ఈ పెరుగుదలకు ప్రధాన కారణమని ఇంజనీరింగ్ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

**ఎల్‌నినో ముప్పు వేళ..**

రాష్ట్రంలో ఎల్‌నినో విలయం కారణంగా భూగర్భ జలాలు అడుగంటిపోతుండటంతో రైతులు తమ పంటలను బతికించుకునేందుకు విద్యుత్ మోటార్లపైనే పూర్తిగా ఆధారపడుతున్నారు. పొట్టకొచ్చిన వరి పంటను ఎండకుండా కాపాడేందుకు డిస్కంలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఏకకాలంలో విపరీతమైన లోడ్ పెరుగుతుండటంతో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం, లోవోల్టేజీ సమస్యలు తలెత్తకుండా టీజీఎస్పీడీసీఎల్, టీజీఎన్‌పీడీసీఎల్ యాజమాన్యాలు అప్రమత్తమయ్యాయి. ఈ క్రమంలో క్షేత్రస్థాయి సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అధికారులు నేరుగా 'పొలాల బాట' పడుతున్నారు. వారంలో రెండు రోజులు కార్యాలయాలకే పరిమితం కాకుండా నేరుగా రైతుల పొలాల వద్దకు వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరు, విద్యుత్ లైన్ల పరిస్థితిని సమీక్షిస్తున్నారు. సరఫరాలో ఎలాంటి అంతరాయాలు కలగకుండా ఇంజనీరింగ్ సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేస్తూ రైతన్నలకు భరోసా కల్పిస్తున్నారు.

**విద్యుత్‌ను పొదుపుగా వాడాలి.. నీటిని సంరక్షించాలి: సీఎండీ జితేష్ వి. పాటిల్**

రికార్డు స్థాయి విద్యుత్ డిమాండ్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వినియోగదారులకు నాణ్యమైన సరఫరాను అందించేందుకు క్షేత్రస్థాయిలో అంకితభావంతో పనిచేస్తున్న ఇంజనీర్లు, సిబ్బందిని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్ అభినందించారు. అయితే ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భూగర్భ జలాలు ప్రమాదకర స్థాయిలో తగ్గుతున్నందున ముఖ్యమంత్రి సూచనల మేరకు ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. అవసరం లేని సమయంలో లైట్లు, ఫ్యాన్లు, ఏసీలు ఇతర విద్యుత్ పరికరాలను ఆపివేయడం ద్వారా గ్రిడ్‌పై పడుతున్న అదనపు ఒత్తిడిని తగ్గించవచ్చని స్పష్టం చేశారు. ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ప్రజలు సైతం సంయమనం పాటించి ఈ ఎల్‌నినో కరువు గండాన్ని విజయవంతంగా ఎదుర్కొనేందుకు సహకరించాలని సీఎండీ పిలుపునిచ్చారు.

# మూడు నెలల్లోగా రోహిత్ వేముల బిల్లు ముసాయిదా

**మొదటిపేజీ తరువాయి**

డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అధికార్లను ఆదేశించారు. కమిటీ ఏర్పాటు నుంచి వివిధ భాగస్వామ్య పక్షాలతో సంప్రదింపుల వరకు ప్రతి దశను నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయాలని, ఎలాంటి జాప్యానికి తావివ్వరాదని సూచించారు.తెలంగాణ సచివాలయంలో శుక్రవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన రోహిత్ వేముల తెలంగాణ బిల్లుపై సీనియర్ సివిల్ సర్వెంట్ల కమిటీ రెండో సమావేశం జరిగింది. ప్రతిపాదిత బిల్లు రూపకల్పనకు అనుసరించాల్సిన విధానం, కమిటీ కూర్పు, న్యాయపరమైన అంశాలు, వివిధ వర్గాలతో సంప్రదింపుల ప్రక్రియపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. విద్యార్థుల హక్కులకు సమర్థవంతమైన రక్షణ కల్పించేలా చట్టాన్ని రూపొందించేందుకు స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని ఉప ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. రోహిత్ వేముల చట్ట రూపకల్పన ప్రక్రియకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ (ఎస్‌సీడీడీ) నాయకత్వం వహించాలని సూచించారు. అవసరమైన సంబంధిత శాఖలు,
సంస్థలకు కమిటీలో ప్రాతినిధ్యం కల్పించాలని, న్యాయ శాఖను భాగస్వామిగా చేర్చాలని స్పష్టం చేశారు. విద్యాశాఖ, హోంశాఖ, యూజీసీ తదితర సంస్థల భాగస్వామ్యంపై పరిశీలన జరపాలని సూచించారు. కమిటీని వీలైనంత త్వరగా ఏర్పాటు చేసి ముసాయిదా తయారీకి అవసరమైన కార్యాచరణను ప్రారంభించాలని ఆదేశించారు. రోహిత్ వేముల బిల్లు విషయంలో సమాజంలోని వివిధ వర్గాల నుంచి సమగ్ర సంప్రదింపుల ప్రక్రియ చేపట్టాలన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, న్యాయ నిపుణులు, పౌర సమాజ సంస్థలు, విద్యా రంగ నిపుణులు, ఇతర భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరిపేందుకు ముందుగా జాబితా రూపొందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఉన్నత విద్యాసంస్థల్లో వివక్షకు సంబంధించిన అంశాలు, చట్ట అమలులో ఎదురయ్యే సవాళ్లను పరిగణనలోకి తీసుకొని ముసాయిదా సిద్ధం చేయాలని చెప్పారు. ప్రభుత్వ అధికారులతోపాటు నిపుణుల సంస్థల ప్రతినిధుల సూచనలను కూడా పరిగణనలోకి తీసుకోవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ అంశాలపై చర్చించిన అనంతరం న్యాయశాఖను కమిటీలో సభ్య శాఖగా చేర్చాలని, అయితే కమిటీకి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ నాయకత్వం వహించాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అవసరాన్ని బట్టి ఇతర శాఖలు, నిపుణులు, సంబంధిత సంస్థలతో సంప్రదింపులు జరపాలని సూచించారు. రోహిత్ వేముల బిల్లుకు అవసరమైన న్యాయపరమైన, సాంకేతిక అంశాల్లో నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం సహకారం తీసుకోవడంపై సమావేశంలో చర్చించారు. నిబంధనల రూపకల్పనలో సహకరించేందుకు నల్సార్ విశ్వవిద్యాలయం అంగీకరించినట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యదర్శి విజయేంద్ర బోయి ఉప ముఖ్యమంత్రికి వివరించారు.

## యాదాద్రి'కి 'మహానది' బొగ్గు కేటాయించాలి

**మొదటిపేజీ తరువాయి**

రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులు, పెండింగ్ సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. సత్తుపల్లి బ్లాక్3 బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థకే కేటాయించాలని కోరారు. అలాగే తెలంగాణ రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి కోల్ ఇండియా సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.100 కోట్లు మంజూరు చేయాలని తుమ్మల విజ్ఞప్తి చేశారు.

# జీవన సౌందర్యాన్ని చాటే పండుగ బతుకమ్మ

**హైదరాబాద్, అక్టోబర్ 16 (సిరి న్యూస్):**
బతుకమ్మ అంటే పూల పండుగ మాత్రమే కాదు.. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ప్రకృతిని పూజిస్తూ పూలను కొలుస్తూ జీవన సౌందర్యాన్ని చాటే పండుగ అని పేర్కొన్నారు. తెలంగాణ అస్తిత్వం.. ఆడబిడ్డల ఆనందం.. మహిళల ఐక్యత.. ఆత్మీయత కలగలిసిన పండుగ బతుకమ్మ అని చెప్పారు. తంగేడు, గునుగు పూలతో పేర్చే బతుకమ్మలో తెలంగాణ మట్టి పరిమళం ఉంటుందని, ప్రకృతిని ప్రేమించడం.. పర్యావరణాన్ని కాపాడుకోవడం బతుకమ్మ మనకు నేర్పించే గొప్ప సందేశం అని అన్నారు. కులమతాలకు అతీతంగా మహిళలంతా ఒక్కచోట చేరి సంబరాలు చేసుకోవడం బతుకమ్మ ప్రత్యేకత అన్నారు. బతుకమ్మ పాటల్లో తెలంగాణ పల్లె జీవితం.. మహిళల కష్టసుఖాలు.. మన నేల సంస్కృతి ప్రతిధ్వనిస్తాయని తెలిపారు. తరతరాలుగా వస్తున్న బతుకమ్మ సంప్రదాయాన్ని మన పిల్లలకు అందించడం మనందరి బాధ్యత అన్నారు. మన పండుగలను కాపాడుకోవడం అంటే మన మూలాలను, మన అస్తిత్వాన్ని కాపాడుకోవడమేనని మంత్రి సీతక్క పేర్కొన్నారు. బతుకమ్మ బతుకు సందేశం ఇస్తుంది.. ఐక్యతను చాటుతుంది.. తెలంగాణ గర్వాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తుంది అని చెప్పారు.

# పోలీస్ యూనిఫామ్ లో డ్యాన్స్ చేస్తే చర్యలు

**హైదరాబాద్, అక్టోబర్ 16 (సిరి న్యూస్):**
పోలీసు యూనిఫామ్లో ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొనడం, డ్యాన్సులు వేయడం వంటి చర్యలపై డీజీపీ సీవీ ఆనంద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాకీ దుస్తుల్లో రీల్స్, డ్యాన్సులు చేయడం నిబంధనలకు విరుద్ధమని, ఇలాంటి చర్యలకు పాల్పడే సిబ్బందిపై కఠినమైన క్రమశిక్షణ చర్యలు తప్పవని అధికారులకు స్పష్టమైన వార్నింగ్ ఇచ్చారు. కొంతకాలంగా రకరకాల ప్రైవేట్ ఈవెంట్లలో, సాంస్కృతిక కార్యక్రమాల్లో విధి నిర్వహణలో లేదా యూనిఫామ్ లో ఉన్న పోలీసులు డ్యాన్స్ వేసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ వీడియోలపై నెటిజన్ల నుంచి, ప్రజా సంఘాల నుంచి తీవ్ర చర్చ జరగడమే కాక క్రమశి క్షణకు మారుపేరైన పోలీసు శాఖ ప్రతిష్ట దిగజారుతోందన్న విమర్శలు తారస్థాయికి చేరాయి. ఈ పరిణామాలను తీవ్రంగా పరిగణించిన డీజీపీ ఆనంద్ ఈ ఆదేశాలను జారీ చేశారు. పోలీసు యూనిఫామ్ అనేది దుస్తులు మాత్రమే కాదని, అది బాధ్యత, అధికారం, అత్యున్నత క్రమశిక్షణకు ప్రతీక అని డీజీపీ స్పష్టం చేశారు. ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది ఆ దుస్తుల గౌరవాన్ని, సమాజంలో పోలీస్ వ్యవ స్థకున్న మర్యాదను కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇకపై యూనిఫామ్ లో డ్యాన్సు లు చేసినా, విధి నిర్వహణకు సంబంధం లేని ప్రైవేట్ కార్యక్రమాల్లో యూనిఫామ్ లో పాల్గొన్నా శాఖాపరమైన విచారణ ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# మోదీకి వ్యతిరేకంగా విద్రోహ శక్తుల కుట్రలు

**హైదరాబాద్, అక్టోబర్ 16 (సిరి న్యూస్):**
శ్రీలంకలో ప్రభుత్వాన్ని కూల్చిన మాదిరిగానే భారత్‌లోనూ ఎన్డీయే ప్రభుత్వాన్ని కూల్చేస్తామని రాహుల్ గాంధీ దింపుడు కళ్లం ఆశలు పెట్టుకుంటున్నారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ.. నీకు దమ్ముంటే ప్రజాదరణతో ఎన్నికైన మోదీ ప్రభుత్వాన్ని పడగొట్టి చూడు అంటూ తీవ్రంగా హెచ్చరించారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఎన్నికల నిర్వహణ యావత్ ప్రపంచానికే ఆదర్శమని స్పష్టం చేశారు. అమెరికా వంటి అగ్రరాజ్యాల్లో ఎన్నికల ప్రక్రియ, కౌంటింగ్ నెలలతరబడి సాగుతుందని, కానీ మన దేశంలో 140 కోట్ల మంది ప్రజల అభీష్టాన్ని నిష్పక్షపాతంగా ఒక్క రోజులోనే తీర్పు వెల్లడించే అద్భుతమైన స్వతంత్ర వ్యవస్థ ఎన్నికల కమిషన్‌దని గుర్తు చేశారు. అలాంటి ఎన్నికల కమిషన్‌పై బురద చల్లేందుకు రాహుల్ నిరంతరం యత్నిస్తున్నారని మండిపడ్డారు. దేశ భద్రతను కాపాడుతూ దేశ ప్రజల, యువత హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్న జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌ను రాజకీయాల్లోకి లాగడం అత్యంత దుర్మార్గమని కిషన్ రెడ్డి ఖండించారు. రాహుల్ వ్యవహారశైలి అత్యంత బాధ్యతారాహిత్యంగా ఉందని ఆయన విమర్శించారు. ఉన్నధికారులు తనకు టచ్‌లో ఉండి సమాచారం లీక్ చేస్తున్నారని ప్రగల్భాలు పలకడం హాస్యాస్పదమన్నారు. సాధారణంగా ప్రతిపక్ష నాయకుడు అధికారులతో సత్సంబంధాలు పెంచుకోవడం గౌరవప్రదమని, కానీ ప్రభుత్వ అధికారులతో మాట్లాడే సంస్కృతి, సోయి రాహుల్‌కు లేవని దుయ్యబట్టారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి ఇంత బాధ్యతారాహిత్యమైన, బలహీనమైన ప్రతిపక్ష నేతను దేశం ఎన్నడూ చూడలేదని విమర్శించారు. నాడు వాజ్‌పేయి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు కాంగ్రెస్‌తో విభేదాలు ఉన్నప్పటికీ దేశ ప్రయోజనాల కోసం పీవీ నరసింహారావు ప్రభుత్వ హయాంలో ఐక్యరాజ్య సమితిలో భారత ప్రతినిధి బృందానికి నేతృత్వం వహించిన సంప్రదాయాన్ని గుర్తు చేశారు. చరిత్ర చదివి ఇలాంటి విలువలు నేర్చుకోవాలని రాహుల్‌కు హితవు పలికారు. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను బెదిరిస్తూ రాహుల్ దాదాగిరి భాష మాట్లాడుతున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. 'ప్రజలు మీకు వోట్లు వేయకపోతే ఎన్నికల కమిషనర్ బాధ్యుడా? తమిళనాడులోనో, కేరళంలోనో.. ఇలా ఎక్కడైనా బీజేపీ ఓడిపోతే తాము ఇలాగే దాదాగిరి భాష మాట్లాడాలా అని ప్రశ్నించారు. వోట్ల చోరీ ఎక్కడా జరగలేదని, చోరోం కూ జనతా వోట్ నహీ దేరహీ (దొంగలకు ప్రజలు ఓటు వేయడం లేదు) అన్న వాస్తవాన్ని రాహుల్ గ్రహించాలని చురకలంటించారు.

**న్యాయస్థానాలకు ఊరేగింపులు గర్హనీయం**

న్యాయస్థానాల ముందుకు కాంగ్రెస్ నేతలు ఊరేగింపుగా వెళ్లడం అత్యంత గర్హనీయమని అన్నారు. స్వాతంత్ర్య పోరాటం జరిగినప్పుడు కూడా ఎవరూ కోర్టుల ముందు ఊరేగింపులు చేయలేదని, కానీ రాహుల్ గాంధీ ముఖ్యమంత్రులు, ఎంపీలు, పదవులు పోయిన నాయకులను విమానాలు, రైళ్లలో తరలించి సుప్రీంకోర్టుపై ఒత్తిడి తెచ్చేందుకు, న్యాయమూర్తులను బ్లాక్‌మెయిల్ చేసేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. కాంగ్రెస్ శైలిని ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. బారికేడ్లు ఎక్కి డ్యాన్సులు చేయడం, మహిళా పోలీసులపై దురుసుగా ప్రవర్తించడం, మహిళా కానిస్టేబుల్‌పై ప్రియాంక గాంధీ పిడిగుద్దులు కురిపించడం చూసి దేశ ఆడబిడ్డలు ఛీత్కరించుకుంటున్నారని అన్నారు.

**రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచకాలు**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎండగడుతూ ఇందిరా పార్క్ వద్ద ధర్నా చేయాలన్నా, ఫీజు రీయింబర్స్‌మెంట్, జీవో 22ఏ సమస్యలపై పోరాడాలన్నా బీజేపీ కార్యకర్తలను, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని వారంలో ఐదుసార్లు అర్ధరాత్రి ఇళ్లల్లోకి చొరబడి అక్రమంగా నిర్బంధిస్తున్నారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో రైతులు ఏడాదిన్నరపాటు నిరసనలు చేపడితే నీరు, ఆహారం, మరుగుదొడ్లు కల్పించి కేంద్రం ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించిందని గుర్తుచేశారు. ఇక్కడ ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ, బీజేపీ నాయకులు బయటకు రాకుండా గృహ నిర్బంధాలు చేస్తూ ఢిల్లీలో రాజ్యాంగ పరిరక్షణ అంటూ రేవంత్ రెడ్డి ఇచ్చే పెద్ద పెద్ద ఉపన్యాసాలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఆగ్రహించారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

**బెంగళూరు, అక్టోబర్ 16 (సిరి న్యూస్) :**



తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు ఒకే విలువ ఆధారిత గొలుసులో భాగమని, రెండు రాష్ట్రాల భాగస్వామ్యం దక్షిణ భారత ఆర్థికాభివృద్ధికి మరింత తోడ్పడుతుందని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న విస్తృత అవకాశాలను వివరించేందుకు బెంగళూరులో శుక్రవారం నిర్వహించిన 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026' రోడ్‌షో విజయవంతంగా ముగిసింది. కర్ణాటకకు చెందిన పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆయన ఆహ్వానించారు. 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట' డిసెంబర్ 7 నుండి 9 వరకు హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో ఘనంగా జరగనుందని వివరించారు. 2034 నాటికి తెలంగాణను లక్ష కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడం, 2047 నాటికి 3 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించినట్లు మంత్రి వివరించారు. ఏరోస్పేస్, లైఫ్ సైన్సెస్, సెమీకండక్టర్లు, టెక్స్‌టైల్స్ రంగాల్లో పెట్టుబడులు, ఉమ్మడి భాగస్వామ్యాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అత్యాధునిక మౌలిక వసతులు, పారిశ్రామిక అనుకూల విధానాలతో తెలంగాణ పారిశ్రామిక రంగానికి గమ్యస్థానంగా మారిందని చెప్పారు.

# హ్యుందాయ్ ప్లాంట్ ఏర్పాటు చేయండి

**మొదటిపేజీ తరువాయి**

ఆదేశించారు. ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ (హెచ్ఎంఐఈ) మేనేజింగ్ డైరెక్టర్ చాంగ్యాన్ చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శుక్రవారం సమావేశమైంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, జహీరాబాద్‌లో ప్రతిపాదిత ప్రాజెక్టు పురోగతిపై చర్చించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మాన్యుఫాక్చరింగ్ జోన్ (నిమ్స్)లో రూ.8,528 కోట్ల పెట్టుబడితో హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ ఇంటిగ్రేటెడ్ గ్లోబల్ ఆర్ అండ్ డీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. 678 ఎకరాల్లో విడతలవారీగా అభివృద్ధి చేయనున్న ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తం 4,276 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ప్రాజెక్టు పురోగతిని హ్యుందాయ్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. రాబోయే కొద్ది నెలల్లోనే ఆర్ అండ్ డీ కేంద్రం నిర్మాణానికి భూమి పూజ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రాజెక్టు పనులు వేగంగా ముందుకు సాగేందుకు ప్రభుత్వం సహకరించాలని వారు సీఎంను కోరారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి అవసరమైన అనుమతుల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ భౌగోళికంగా దేశం మధ్యలో ఉందని, హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు కలిగిన నగరమని ముఖ్యమంత్రి తెలిపారు. దేశంలోని ఆరు ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలతో పోలిస్తే హైదరాబాద్ సురక్షితమైన, జీవించడానికి అనుకూలమైన కాస్మోపాలిటన్ నగరంగా గుర్తింపు పొందిందన్నారు. కార్ల తయారీ పరిశ్రమకు అవసరమైన రవాణా, మౌలిక సదుపాయాలు తెలంగాణలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. రహదారులు, రైలు మార్గాలు, విమానాశ్రయాలతోపాటు భవిష్యత్తులో ఓడరేవులకు హైస్పీడ్ కనెక్టివిటీ కల్పించే ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. ప్రత్యేక మొబిలిటీ క్లస్టర్ల అభివృద్ధితో వాహన తయారీ రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని చెప్పారు. పెరిఅర్బన్ రీజియన్ (ప్యూర్) వంటి ప్రణాళికల ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక విస్తరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, తయారీ రంగంలో పెట్టుబడులకు అనువైన వేదికగా నిలుస్తుందని సీఎం వివరించారు. తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో 2024 ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం హ్యుందాయ్ ప్రతినిధులతో చర్చలు జరిపింది. 2025 జూన్‌లో హ్యుందాయ్ ఆరఅండ్‌డీ కేంద్రం ప్రతిపాదనకు మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. ప్రపంచస్థాయి సౌకర్యాలతో భారీ శాటిలైట్ నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని సీఎం హ్యుందాయ్ ప్రతినిధులకు వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను తెలియజేస్తూ రాబోయే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026కు హాజరుకావాలని సంస్థ యాజమాన్యాన్ని ఆహ్వానించారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ సాంకేతిక, అధునాతన ఇంజినీరింగ్ కేంద్రంగా మరింత బలోపేతం చేయాలన్న హ్యుందాయ్ లక్ష్యం తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌కు అనుగుణంగా ఉందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ చాంగ్యాన్ చో తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానంలో తమ సంస్థ భాగస్వామిగా కొనసాగుతుందన్నారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు, ఎక్స్‌అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**హైదరాబాద్‌తో రెండు దశాబ్దాల అనుబంధం**

హ్యుందాయ్ సంస్థకు హైదరాబాద్‌తో రెండు దశాబ్దాల అనుబంధం ఉంది. హైటెక్ సిటీలోని కేంద్రం అధునాతన వాహన ఇంజినీరింగ్‌కు మద్దతునిస్తూ కీలక ఆరఅండ్‌డీ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఈ సామర్థ్యాలను మరింత విస్తరించేలా జహీరాబాద్‌లో గ్లోబల్ ఆరఅండ్‌డీ, మెగా టెస్టింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ కేంద్రం ద్వారా వాహనాల రూపకల్పన, పరీక్షలు, పనితీరు, ధ్రువీకరణ, నాణ్యతా ప్రమాణాల పరిశీలనతోపాటు ఇంజినీరింగ్ ప్రక్రియలను మరింత మెరుగుపరిచేందుకు అవకాశం కలగనుంది. హ్యుందాయ్ అధునాతన సాంకేతిక సామర్థ్యాలను బలోపేతం చేయడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషించనుంది.

# కరువు నివారణలో సీఎం అట్టర్ ఫ్లాప్

- రేవంత్ అవగాహనా రాహిత్యంతోనే సమస్య
- రైతు కూలీలకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలి
- పవర్ మ్యాక్స్ కంపెనీతో ఒప్పందం ఏంటో బయటపెట్టాలి
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్, అక్టోబర్ 16 (సిరి న్యూస్):**

కరువు వస్తుందనే ముందే హెచ్చరించినా ముందస్తు చర్యలు చేపట్టడంలో సీఎం రేవంత్ రెడ్డి అట్టర్ ఫ్లాప్ అయ్యారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. బంజారాహిల్స్ లోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది జనవరి నుంచే ఎల్ నినో ఎఫెక్ట్ తో తీవ్రమైన కరువు వచ్చే ప్రమాదముందని హెచ్చరించినా కనీస చర్యలు చేపట్టలేదన్నారు. దొంగలు పడిన ఆరు నెలలకు అన్నట్లుగా ఇప్పుడొచ్చి రైతులు త్యాగాలు చేయాలని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. కరువు విషయంలో తాను ఏమీ చేయలేనని రేవంత్ రెడ్డి నిస్సహాయతను వ్యక్తం చేస్తూ చేతులెత్తేశారని మండిపడ్డారు. ఆగస్టులో 28 అలర్ట్ అయి ఉంటే పరిస్థితి వేరేలా ఉండేదన్నారు. పక్క రాష్ట్రాలు కరువు మండలాలను ప్రకటించి కేంద్రానికే ఇప్పటికే నివేదిక పంపాయని గుర్తు చేశారు. మన సీఎం మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించి ఇప్పుడు రివ్యూలు అంటూ కాలం వెళ్లదీసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతోందని, ఇప్పటివరకు పాలమూరు రంగారెడ్డి పూర్తి చేయలేదని, మేడిగడ్డ బ్యారేజ్ ను కూడా రిపేర్ చేయలేదని అన్నారు. వాటిని పూర్తి చేసి ఉంటే ఇవ్వాళ రాష్ట్రానికి ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.1.86 లక్షల కోట్లు ఖర్చు చేసినా ప్రాజెక్టులు పూర్తి కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రూ.26 వేల కోట్లు ఖర్చు చేసినప్పటికీ ఒక్క ఎకరానికి కూడా కొత్తగా నీళ్లు ఇవ్వలేదన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ రిపేర్లు చేసుకోవడానికి ఇదే సరైన సమయమని, వచ్చే వర్షాకాలంలోగా ఆ పనులు పూర్తి చేసి గోదావరి నీళ్లను వినియోగంలోకి తేవాలని ఆమె డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అనుభవలేమి రాష్ట్రానికి శాపంగా మారిందన్నారు. పంట నష్టపోయిన వారికి ఎకరానికి రూ.10 వేలు ఇస్తామని లీకులు ఇస్తున్నారే తప్ప ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయడం లేదన్నారు. యాసంగిలో పంటలు సాగు చేయకపోతే రైతు కూలీలు ఆగమయ్యే పరిస్థితి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు సైతం పనులు లేక పట్టణాలకు వలస వెళ్లే పరిస్థితి ఉందని, పట్టణాల్లో సరైన ఉపాధి అవకాశాలు లేవని అన్నారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వడంతో పాటు వారి కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీలో పని దినాలు పెంచడం కోసం ఇప్పుడు కమిటీ వేస్తే ఎప్పుడు కేంద్రానికి నివేదిక ఇస్తారు.. వాళ్లు ఎప్పుడు ఆమోదిస్తారని ప్రశ్నించారు. యాదాద్రి పవర్ ప్లాంట్ లో కొన్ని కాంపొనెంట్లను ప్రైవేటీకరించి దోచుకునేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. పవర్ మ్యాక్స్ కంపెనీతో ముఖ్యమంత్రికి ఉన్న సంబంధాన్ని బయటపెట్టాలని డిమాండ్ చేశారు. కరెంట్ విషయంలో ప్రభుత్వానికి అధికారం ఉండాలని గతంలో మాట్లాడిన సీఎం.. ఇప్పుడు ప్రైవేటీకరణకు ఎందుకు యత్నిస్తున్నారని ప్రశ్నించారు. రైతులకు నీళ్లు, కరెంట్ ఇవ్వగలిగే పరిస్థితి ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదని, ఈ విషయాన్ని రైతులు గమనించాలని కోరారు. కరెంట్ కష్టాలను అధిగమించేందుకు అవసరమైతే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను కలుస్తామని, ఢిల్లీకి వెళ్లి కేంద్రం పెద్దలతో మాట్లాడతామని చెప్పారు. హైదరాబాద్ లో నీటి కొరతకు కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 8 వేల చెరువులు మాయం చేశారని చెప్పారు. దీంతో నగరంలో భూగర్భ జలాలు అడుగంటాయని తెలిపారు. కరువు విషయంలో అఖిలపక్ష మీటింగ్ పెడతామని అంటున్నారని కానీ దానితో ప్రయోజనం ఏముంటుందని ప్రశ్నించారు. ఈ పని ముందే చేయాల్సిందన్నారు. బీసీ బిల్లు విషయంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి ఎందుకు తీసుకెళ్లలేదని నిలదీశారు. ఇప్పుడు తాను చేసిన తప్పుకు అందరినీ భాగస్వాములు చేసే ప్రయత్నం చేస్తున్నారని కవిత మండిపడ్డారు. విదేశీ బొగ్గు కొనుగోలు ఒప్పందాలపై విచారణ పేరుతో ప్రతిమ శ్రీనివాస్ రావుకు వ్యతిరేకంగా కేటీఆర్ లేఖ రాయడంపై కవిత ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఉద్యమకాలంలో బీఆర్ఎస్ కు పూర్తి అండగా ఉన్న ఆయనపై విచారణ కోరడం అంటే నమ్మినోళ్లను నట్టేట ముంచడమేనన్నారు. సాయం చేసిన వాళ్లను, కుల బంధువులను ఇబ్బంది పెట్టడం, ఇంటి మనిషినైనా తనను కిరాయి మనుషులతో తిట్టించే నైజం కేటీఆర్ ది అని మండిపడ్డారు. తమ పోరాటాలతోనే ప్రభుత్వం దిగి వచ్చి సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహిస్తోందని గుర్తు చేశారు.

# 'సహకార' ఎన్నికల కోసం ఒత్తిడి తేవాలి

- కేటీఆర్‌కు సహకార సంఘాల అధ్యక్షుల విజ్ఞప్తి
- సహకారం అందిస్తామని కేటీఆర్ హామీ



**హైదరాబాద్, అక్టోబర్ 16 (సిరి న్యూస్):**

రాష్ట్రంలోని సహకార సంఘాలు, సహకార బ్యాంకులకు వెంటనే ఎన్నికలు నిర్వహించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘా(పీఏసీఎస్)ల అధ్యక్షులు బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కోరారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన సహకార సంఘాల అధ్యక్షులు తెలంగాణ భవన్‌లో ఆయనను కలిసి సహకార రంగం ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. వారి విజ్ఞప్తిపై స్పందించిన కేటీఆర్ ఎన్నికల నిర్వహణ కోసం తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రం ఏర్పడిన సమయంలో సహకార బ్యాంకుల మొత్తం వ్యాపారం సుమారు రూ.13 వేల కోట్లుగా ఉండగా కేసీఆర్ నేతృత్వంలోని పదేళ్ల బీఆరఎస్ పాలనలో అది రూ.60 వేల కోట్లకు చేరిందని అధ్యక్షులు తెలిపారు. రైతాంగానికి మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో సొసైటీలకు స్వయం ప్రతిపత్తి కల్పించి, ఎన్నికల ద్వారా పాలకవర్గాలను ఏర్పాటు చేయడంతో రైతులకు చేరువగా సేవలు అందించగలిగాయని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పాలకవర్గాలతో నడిపిస్తుండటంతో సహకార రంగం తీవ్రంగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**పంట రుణాలు ఇవ్వలేని స్థితిలో సహకార బ్యాంకులు**

మేనేజ్‌మెంట్ కమిటీలు లేకపోవడంతో సహకార బ్యాంకులు రైతులకు పంట రుణాలు అందించలేని పరిస్థితి ఏర్పడిందని అధ్యక్షులు తెలిపారు. ప్రస్తుత పంట సీజన్‌లో సహకార బ్యాంకుల ద్వారా పంట రుణాలు అందించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. బ్యాంకుల సీఈవోలకు పరిమిత అధికారాలే ఉండటంతో రూ.10 లక్షలకు మించిన రుణాల మంజూరుకు అవసరమైన నిర్ణయాలు తీసుకోవడం కష్టమవుతోందన్నారు. దీంతో జిల్లా సహకార బ్యాంకుల కార్యకలాపాలు, వ్యవసాయ అనుబంధ రంగాలకు రుణాల పంపిణీ కూడా ప్రభావితమవుతున్నాయని వివరించారు. ఉన్నత విద్య కోసం ఐఐటీలు, ఐఐఎంలలో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు సైతం రుణాలు అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. పాలకవర్గాల పునరుద్ధరణ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉందని, న్యాయపరమైన ప్రక్రియలో జాప్యం జరుగుతున్నందున తక్షణమే ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కేటీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. సహకార సంఘాలు, బ్యాంకులు తిరిగి బలోపేతం కావాలన్నా, రైతులకు పంట రుణాలు, విద్యార్థులకు విద్యా రుణాలు సహా అవసరమైన సేవలు సక్రమంగా అందాలన్నా పాలకవర్గాలకు ఎన్నికలు జరిపించాలని కోరారు.

# ఈఎంఐ సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 16 (సిరి న్యూస్):**

సింగరేణిలో కుంభకోణాలు జరుగుతున్నాయని తాము చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్ లో శనివారం జరిగిన నర్సంపేట నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి కుంభకోణాలు, ప్రతిపాదిత విదేశీ బొగ్గు కొనుగోళ్ల వ్యవహారంపై దమ్ముంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి హయాంలో జరిగినట్లు తాము ఆరోపిస్తున్న అక్రమాలపైనా న్యాయ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. తాను ఉత్తరం రాస్తే విచారణకు ఆదేశిస్తానని ముఖ్యమంత్రి చెప్పడం కాదని, మీడియా ముందు ప్రకటనలు చేయడం కాక వాస్తవంగా విచారణ జరిపించాలని స్పష్టం చేశారు. సింగరేణిలో తన బామ్మర్ది ప్రమేయంతో జరిగిందని తాము ఆరోపిస్తున్న రూ.10 వేల కోట్ల కుంభకోణంపైనా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో సోలార్ పవర్ కుంభకోణాన్ని కూడా బయటపెడతామన్నారు. గతంలో 70 మిలియన్ మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసిన సింగరేణిని బలహీనపరిచి, ఇప్పుడు ఆ సంస్థను పక్కనపెట్టి విదేశీ బొగ్గు కొనుగోళ్లకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఒకప్పుడు 24 గంటల విద్యుత్ సరఫరాకు అండగా నిలిచిన సింగరేణినే ఇప్పుడు రేవంత్ రెడ్డి బదనాం చేస్తున్నారని విమర్శించారు. సింగరేణిలో టన్ను బొగ్గు సుమారు రూ.3,800కు లభిస్తుంటే విదేశాల నుంచి కొనుగోలు చేస్తే టన్నుకు రూ.10 వేల నుంచి రూ.12 వేల వరకు ఖర్చవుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఆస్ట్రేలియా నుంచి బొగ్గు కొనుగోళ్ల పేరుతో కమీషన్లు పొందేందుకే ఈ వ్యవహారాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అధిష్ఠానానికి 'ఈఎంఐ'లు కట్టకపోతే ముఖ్యమంత్రి పదవి పోతుందనే భయంతోనే విదేశీ బొగ్గు కొనుగోళ్ల వ్యవహారంలో కమీషన్లు సమకూర్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్‌కు చెల్లించాల్సిన ఈఎంఐలను వసూలు చేసేందుకే ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రాష్ట్రంలో ఉన్నారని, రికవరీ ఏజెంట్‌లా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు.

సింగరేణిలో బొగ్గు ఉత్పత్తిని తగ్గించడం వల్లే నేడు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల వద్ద బొగ్గు కొరత ఏర్పడిందన్నారు. సింగరేణికి చెల్లించాల్సిన సుమారు రూ.60 వేల కోట్ల బకాయిలను పెండింగ్‌లో పెట్టి బొగ్గు సరఫరా చేయడం లేదంటూ సంస్థను బదనాం చేస్తున్నారని విమర్శించారు. విద్యుత్ సరఫరా వ్యవస్థను దెబ్బతీసిన తర్వాత ఇప్పుడు విద్యుత్ కొనుగోలు చేయాలంటే కరెంట్ అందుబాటులో లేదంటూ అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. గతంలో ఛత్తీస్‌గఢ్ లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంతో విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకున్నప్పుడు కూడా కుంభకోణంగా చిత్రీకరించారని గుర్తుచేశారు. అప్పట్లో యూనిట్ విద్యుత్‌ను రూ.3.90కు కొనుగోలు చేస్తే కుంభకోణమని ఆరోపించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు యూనిట్‌కు రూ.15 చెల్లించి విద్యుత్ కొనుగోలు చేయాలని చూస్తోందని విమర్శించారు. గత విద్యుత్ కొనుగోళ్లపై కుంభకోణం పేరుతో కమిషన్ ఏర్పాటు చేసి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు కుట్ర చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో సుమారు 30 లక్షల విద్యుత్ పంపుసెట్లు ఉన్నాయని, రైతులకు నిరంతర విద్యుత్ అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. కుటీర పరిశ్రమలు, ఇతర పరిశ్రమలకు కూడా నిరంతర విద్యుత్ సరఫరా అవసరమని తెలిపారు. ఈ అవసరాలను దృష్టిలో పెట్టుకుని బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేసి 24 గంటల విద్యుత్ అందించిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే విద్యుత్ కోతలు మొదలయ్యాయని విమర్శించారు.

సాగునీరు, కరువు పరిస్థితులపై కాంగ్రెస్ ప్రభుత్వం సరైన సమయంలో స్పందించలేదని కేటీఆర్ ఆరోపించారు. సుమారు వెయ్యి టీఎంసీల నీటిని సముద్రంలోకి వదిలేసి ఇప్పుడు ఎల్‌నినోను సాకుగా చూపుతూ చేతులెత్తేస్తున్నారని విమర్శించారు. ఆరు నెలల ముందే కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటిని ఎత్తిపోసి వినియోగించుకోవాలని బీఆర్ఎస్ తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు వద్దకు వెళ్లి వృథాగా దిగువకు ప్రవహిస్తున్న నీటిని ప్రజలకు, ప్రభుత్వానికి చూపించామని చెప్పారు. అయినప్పటికీ ప్రభుత్వం నీటిని ఎత్తిపోసేందుకు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. కొన్నేళ్లుగా తనపై, బీఆర్ఎస్‌పై చేసిన ఆరోపణలు తప్పని తేలిపోతాయనే ఉద్దేశంతోనే రేవంత్ రెడ్డి నీటిని ఎత్తిపోసేందుకు ముందుకు రాలేదని విమర్శించారు. కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీటిని ఎత్తిపోసి వినియోగించుకోవాలని కోరినా ప్రభుత్వం స్పందించలేదన్నారు. అందుబాటులో ఉన్న నీరు వృథాగా దిగువకు వెళ్లిపోయిందని, పంటలు ఎండిపోతున్నాయని, తాగునీరు, సాగునీటి కొరత మొదలైందని ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తు చర్యలు తీసుకోకుండా ఇప్పుడు ఎల్ నినో వచ్చిందని చెప్పి ముఖ్యమంత్రి బాధ్యతల నుంచి తప్పించుకుంటున్నారని ఆరోపించారు. ఏపీలో సుమారు 700 కి.మీ దూరంలోని కుప్పం వరకు నీటిని తీసుకెళ్లారని, పట్టిసీమ పంపుల ద్వారా సుమారు 400 టీఎంసీల నీటిని ఎత్తిపోస్తున్నారని తెలిపారు. పోతిరెడ్డిపాడు మొదలుకొని వివిధ ప్రాజెక్టుల్లో నీటిని నింపుకున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో కేవలం 70 కి.మీ దూరంలో ఉన్న మహబూబ్‌నగర్‌కు కూడా నీటిని తీసుకెళ్లలేకపోతున్నారని రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా రాష్ట్రం దేశానికి అన్నపూర్ణగా నిలిచే పరిస్థితి ఉండేదని, కానీ కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం కరువు దిశగా వెళ్తోందని అన్నారు. తెలంగాణలో క్రాప్ హాలిడే ప్రకటించే పరిస్థితి రావడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. నర్సంపేట నియోజకవర్గంలో రాబోయే రెండేళ్లలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గాన్ని దత్తత తీసుకుని, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. సుదర్శన్ రెడ్డి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని, నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులన్నీ ఐక్యంగా కలిసి పనిచేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆకాంక్ష మేరకు కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రస్తుత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి పార్టీ శ్రేణులన్నీ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో పని చేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని సూచించారు. సింగరేణి పరిరక్షణ, విద్యుత్ సంక్షోభం, సాగునీటి సమస్యలు, రైతుల ఇబ్బందులు వంటి అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటాన్ని కొనసాగిస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఆ వ్యాఖ్యలపై మీ వైఖరి ఏమిటి?

- కాంగ్రెస్‌ను ప్రశ్నించిన బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు



**హైదరాబాద్, అక్టోబర్ 16 (సిరి న్యూస్):**

బంగ్లాదేశ్ తరహాలో దేశంలో అరాచకం, హింస సృష్టించి ప్రభుత్వ మార్పుకు కుట్ర పన్నుతున్న శక్తుల పట్ల కాంగ్రెస్ వైUరి ఏమిటో చెప్పాలని బీజేపీ¾ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు నిలదీశారు. శుక్రవారం ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో కాశ్మీర్ సహా పలు జాతీయ అంశాలపై నిరంతరం దేశ వ్యతిరేక వైఖరిని ప్రదర్శించిన న్యాయవాది ప్రశాంత్ భూషణ్, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ విద్యార్థి విభాగమైన ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్(ఐసా) అధ్యక్షురాలు నేహా బోరా, కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) నేత అభిజీత్ దీప్కే తదితరులు ఢిల్లీ ప్రెస్‌మీట్‌లో చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని, ముమ్మాటికీ దేశద్రోహపూరితమని ఆయన విరుచుకుపడ్డారు. బంగ్లాదేశ్ పరిణామాల నుంచి తాము ప్రేరణ పొంది భారత దేశంలో కూడా అదే రీతిలో 'రెజీమ్ చేంజ' (పాలన మార్పు) చేస్తామంటూ బాహాటంగా మాట్లాడిన మాటలపై కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. ఇక్కడ రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు జరగడం, ప్రజాతీర్పు మేరకు ఒక కూటమి గెలవడం, మరొకటి ఓడిపోవడం నిరంతర ప్రజాస్వామ్య ప్రక్రియ. బంగ్లాదేశ్ తరహా విధ్వంసాన్ని, హింసను ప్రేరణగా తీసుకుని భారతదేశంలో పాలన మార్పు తెస్తామంటూ విద్రోహ శక్తులు ప్రకటించడాన్ని కాంగ్రెస్ పార్టీ సమర్థిస్తుందా అని ఆయన ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఇలాంటి దేశవ్యతిరేక నినాదాలు, కుట్రలు జరుగుతుంటే కాంగ్రెస్ పార్టీ ఎందుకు మౌనం వహిస్తోందని నిలదీశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎప్పుడూ చేతిలో రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని తిరుగుతూ రాజ్యాంగ పరిరక్షణ గురించి ప్రసంగాలు చేస్తుంటారని, కానీ రాజ్యాంగ విలువలనే కాలరాస్తున్న ఈ శక్తులపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఒకవైపు చేతిలో జాతీయ జెండా పట్టుకుని, మరోవైపు విదేశీ నిధుల అండతో దేశంలో అల్లర్లు, అరాచకం సృష్టించేందుకు కొందరు చేస్తున్న ప్రయత్నాలను దేశ ప్రజలంతా నిశితంగా గమనిస్తున్నారని అన్నారు. దేశ ప్రజలకు అత్యంత నమ్మకమైన ప్రజాస్వామ్య వ్యవస్థలు, న్యాయవ్యవస్థ, కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) లాంటి సర్వోన్నత సంస్థలను నిర్వీర్యం చేసేందుకు రాహుల్ గాంధీ, అర్బన్ నక్సలైట్లు, 'టుకుడేటుకుడే' గ్యాంగ్ పక్కా వ్యూహంతో పనిచేస్తున్నాయని ఆరోపించారు. వీరి పోరాటం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆరఎసఎస్ లేదా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌లకు వ్యతిరేకం కాదని, కేవలం అక్రమ మార్గాల్లో అధికారాన్ని చేజిక్కించుకోవడమేనని తేల్చిచెప్పారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో జరిగే ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఎన్నటికీ గెలవలేరని స్పష్టమయ్యాక దేశంలో అశాంతిని ప్రేరేపించి అధికారం దక్కించుకోవడానికి కాంగ్రెస్ నేతలు దేశద్రోహ శక్తులతో చేతులు కలిపారని రామచందర్ రావు విమర్శించారు. స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీగా చెప్పుకునే కాంగ్రెస్ నేడు నక్సలైట్ ఆలోచనా విధానాలకు దిగజారి దేశద్రోహుల పక్కన నిలబడటం సిగ్గుచేటన్నారు.



# రేపు బతుకమ్మ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ అవార్డుల పంపిణీ

- ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు

**హైదరాబాద్, అక్టోబర్ 16 (సిరి న్యూస్):**

హైదరాబాద్ శిల్పకళా వేదికలో శనివారం ఉదయం 11గంటలకు బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ అవార్డుల వేడుకలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను దిల్ రాజు పరిశీలించారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్, ఎఫ్‌డీసీ ఎండీ డాక్టర్ జి.ముకుంద రెడ్డి, క్రియేటివ్ డైరెక్టర్ కొండరాజు, టీజీఎఫ్‌డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు, ఐఅండ్‌పీఆర్ అదనపు సంచాలకుడు డి.ఎస్.జగన్, యాంకర్ ఉదయభాను తదితరులు పాల్గొన్నారు. ఈ ఛాలెంజ్‌కు ఎంపికైన 35 మంది యంగ్ ఫిల్మ్ మేకర్స్‌కు అవార్డులు అందజేస్తారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు, రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఇతర ప్రజా ప్రతినిధులు, సినిమా రంగ ప్రముఖులు, తదితరులు పాల్గొంటారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో 2వ యంగ్ ఇండియా ఫిల్మ్ మేకర్స్ అవార్డ్స్ ఛాలెంజ్ 2026లో భాగంగా 5 కేటగిరీల పోటీలలో పాల్గొనేందుకు 2,670 మంది ఔత్సాహికులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఎంట్రీల పరిశీలన, అవార్డులకు ఎంపికకు ప్రతి కేటగిరీకి ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేశారు. ఫిల్మ్స్, సాంగ్స్, ఫోక్ సాంగ్స్, ఇన్ఫ్లుయెన్సర్స్ కేటగిరీల్లో ప్రతి కేటగిరీలో మొదటి బహుమతిగా రూ.3 లక్షలు, ద్వితీయ బహుమతిగా రూ.2 లక్షలు, తృతీయ బహుమతిగా రూ.లక్ష చొప్పున అందజేస్తారు. ఈ నాలుగు కేటగిరీలో ప్రతి కేటగిరీలో 5 కన్సొలేషన్ బహుమతుల కింద ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున ఇస్తారు. అలాగే 5వ కేటగిరీ ఆర్టికల్స్ అవార్డుల కింద ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల కింద రూ.3 లక్షలు, రూ.2 లక్షలు, రూ.లక్ష చొప్పున అందజేస్తారు.

# ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి

**హైదరాబాద్, అక్టోబర్ 16 (సిరి న్యూస్) :**

ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నేషనల్ హెల్త్ మిషన్(ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులు చేపట్టిన మహా ధర్నాకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాల్లో సేవలందిస్తున్న దాదాపు 17వేల మంది వైద్యులు, ఏఎన్‌ఎంలు, పారా మెడికల్ సిబ్బంది న్యాయమైన హక్కుల కోసం సమ్మెబాట పట్టడం అత్యంత బాధాకరమన్నారు. ఈ ఉద్యోగుల్లో దాదాపు 70 శాతం మంది మహిళలే ఉన్నప్పటికీ వారికి కనీస వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్, ఉద్యోగ భద్రత వంటి ప్రాథమిక హక్కులను నిరాకరించడం దారుణమని మండిపడ్డారు. అత్యవసర వైద్య సేవలు అందించే వారిపై అదనపు పనిభారాన్ని మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జిల్లా కలెక్టర్లకు, ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతోనే ఈనెల 13 నుంచి ఉద్యోగులు విధులను బహిష్కరించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. నేషనల్ హెల్త్ మిషన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తన వంతు నిధులను సకాలంలో రాష్ట్రానికి విడుదల చేస్తున్నప్పటికీ నిర్వహణ బాధ్యత కలిగిన రాష్ట్రం మాత్రం తీవ్ర నిర్లక్ష్యం, తాత్సారం ప్రదర్శిస్తోందని విమర్శించారు.

# మనస్తాపం తో యువకుడి ఆత్మ హత్య

**పెద్ద శంకరం పేట, అక్టోబర్ 16, (సిరి న్యూస్),**



పెద్ద శంకరంపేట గ్రామ శివారు లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివసిస్తున్న నీలకంఠ దుర్గ ప్రసాద్ (32), గురువారం రోజు రాత్రి 10 గంటలకు మద్యం తాగి వచ్చి తన ఇంట్లో తల్లి, అక్కతో గొడవ పడి బెడ్ రూమ్ లోకి వెళ్లి పడుకున్నారు. ఉదయం 6 గంటలకు లేచి చూసే సరికి తన ఇంట్లో ఫ్యాన్ కు తువాల తో ఉరి వేసుకొని మృతి చెందారు. స్థానిక పోలీసుల కథనం మేరకు తన కుటుంబ సమస్యలతో మద్యం తాగుడుకు అలవాటు పడి మన స్థాపం తో నీలకంఠ దుర్గ ప్రసాద్ ఉరి వేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తల్లి హేమలత ఫిర్యాదు పై కేసు నమోదు చేసి జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి నందు పోస్టుమార్టం నిర్వహించి మృత దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు వారు తెలిపారు.

# పి ఆర్ టీ యు టీ ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు గా వాకిటి శ్రీదేవి

**పటాన్ చెరు, అక్టోబర్ 16, (సిరి న్యూస్)**




పి ఆర్ టీ యు టీ ఎస్ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు గా వాకిటి శ్రీదేవి ఎన్నికయ్యారు. వాకిట శ్రీదేవి స్కూల్ అసిస్టెంట్ బయో సైన్స్ టీచర్ గా జడ్పీహెచ్ఎస్ అన్నారం హై స్కూల్ లో పని చేస్తున్నారు. గురు, శుక్రవారం నల్గొండ లో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నుండి రాష్ట్ర కార్యవర్గంలో అసోసియేట్ అధ్యక్షురాలి గా ఎన్నుకున్నందుకు వాకిట శ్రీదేవి రాష్ట్ర అధ్యక్షులు బిక్షం గౌడ్, ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి కి జిల్లా అధ్యక్షులు ఆకుల మానెయ్య, ప్రధాన కార్యదర్శి విఠల్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు తులసీరామ్ రాథోడ్ కి, మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి కి, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# నిర్మల జగ్గారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**సదాశివపేట. అక్టోబర్ 16. (సిరిన్యూస్)**

తుల్జా భవాని యూత్ అధ్యక్షులు, కౌన్సిలర్ శంకర్ గౌడ్ లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని, సకాలంలో వర్షాలు కురిచే పాడిపంటలతో సస్యశ్యామల ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరు, కౌన్సిలర్లు, మండల నాయకులు, తుల్జా భవాని యూత్ సభ్యులు రవీందర్ రెడ్డి, ఫణి కృష్ణ, మహేష్, నిఖిల్, చెర్రీ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా మహా చండీ హోమం



**వెల్దుర్తి,అక్టోబర్ 16, (సిరి న్యూస్):**

వెల్దుర్తి మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఆలయంలో ఏర్పాటుచేసిన దుర్గామాత సన్నిధిలో కుంకుమార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కాలనీతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో హాజరుకావడంతో మండపం మహిళలతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా మహిళలు భక్తిపారవశ్యంతో అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దుర్గామాత సన్నిధి నిర్వాహకులు ఏర్పాటుచేసిన మహా చండి హోమంలో భక్తులు పాల్గొని అమ్మవారి నామస్మరణలు, భక్తి గీతాలతో మండపం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. మహిళలు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి అనుగ్రహం తమ కుటుంబాలపై ఉండాలని ప్రార్థించారు. గ్రామంలో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు మహిళల మధ్య ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యాన్ని చాటిచెప్పేలా ఈ కార్యక్రమం సాగింది.

మహిళల పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# ప్రచార ఆర్భాటం.. మెనూలో ఆహారం మాయం!

- **పట్నం హైవే రెస్టారెంట్‌పై కుటుంబం ఆగ్రహం..**

**మునిపల్లి, అక్టోబర్ 16 (సిరి న్యూస్):**



మునిపల్లి మండలం కంకోల్ టోల్‌గేట్ సమీపంలోని పట్నం హైవే రెస్టారెంట్‌లో ప్రచారానికి తగ్గట్టుగా ఆహార పదార్థాలు అందుబాటులో లేకపోవడంపై ఓ కుటుంబం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇన్‌స్టాగ్రామ్‌తో పాటు ఇతర మాధ్యమాల్లో రెస్టారెంట్ ప్రచారాన్ని చూసి, అక్కడ రకరకాల వంటకాలు లభిస్తాయని ఆశతో దూర ప్రాంతం నుంచి వచ్చినా నిరాశే ఎదురవుతోందని వాపోయింది. ఇప్పటికే రెండు, మూడు సార్లు రెస్టారెంట్‌కు వచ్చినా మెనూలో ఉన్న అనేక ఆహార పదార్థాలు అందుబాటులో లేవని సిబ్బంది చెప్పడంతో అసహనం వ్యక్తం చేసింది.

మెనూలో లేని ఆహార పదార్థాలను అందుబాటులో ఉన్నట్లు చూపించడం, బయట బ్యానర్లలో రకరకాల వంటకాల చిత్రాలతో ప్రచారం చేయడం ఎందుకని కుటుంబ సభ్యులు ప్రశ్నించారు. ఈ విషయంపై యాజమాన్యాన్ని సంప్రదించగా, తమకు మేనేజ్‌మెంట్ నుంచి సహకారం లేకపోవడంతో అడిగిన ఆహారాన్ని అందించలేకపోతున్నామని సిబ్బంది చెప్పినట్లు తెలిపారు. అందుబాటులో లేని వంటకాలను మెనూ నుంచి తొలగించి, నిజంగా లభించే ఆహార పదార్థాల వివరాలనే ప్రచారంలో చూపించాలని డిమాండ్ చేశారు. ప్రచారానికి ఇచ్చే ప్రాధాన్యం వినియోగదారులకు సేవలు అందించడంలోనూ కనిపించాలని, ఆశతో వచ్చే కస్టమర్లను ప్రతిసారీ నిరాశపరచడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంకోల్ టోల్‌గేట్ సమీపంలోని పట్నం హైవే రెస్టారెంట్‌లోనే కాకుండా, కంది వద్ద ఉన్న పట్నం హైవే రెస్టారెంట్‌లోనూ ఇదే పరిస్థితి ఎదురవుతోందని కుటుంబ సభ్యులు ఆరోపించారు.

# మహంకాళిదేవాలయాలలో లక్ష కుంకుమార్చన

- **భారీగా తరలివచ్చిన మహిళా భక్తులు**
- **మహా అన్న ప్రసాదానికి విశేష స్పందన**

**తూప్రాన్ అక్టోబర్ 16 సిరి న్యూస్**





తూప్రాన్ మున్సిపల్ పట్టణం లోని మహంకాళి దేవాలయంలో గత 28 సంవత్సరాలుగా నవ దుర్గా నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు శ్రీ దుర్గాభవాని సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం లక్ష కుంకుమార్చన కార్యక్రమం మహా అన్నప్రసాద కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు అమ్మవారి కుంకుమార్చన కార్యక్రమంలో 500కు పైగా మహిళలు అమ్మవారి కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు అమ్మవారికి అత్యంత ఇష్టమైన లక్ష కుంకుమార్చన కార్యక్రమానికి భారీగా మహిళలు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు మహా అన్న ప్రసాదంలో భాగస్వాములయ్యారు ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తి బృందం స్వాములు మహిళా స్వాములు పాల్గొన్నారు

# కష్టంలో చేయూత.. కన్నీటికి ఊరట.. సీఎం ఆర్ ఎఫ్

**ఝరాసంఘం,అక్టోబర్16(సిరిన్యూస్ )**



ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దేవరంపల్లి గ్రామానికి చెందిన కిందొడ్డి సాలోమణికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ.39,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. శుక్రవారం జహీరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్‌రావు బాధిత కుటుంబానికి ఈ చెక్కును అందజేశారు. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రి ఖర్చులు భరించలేని పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వ సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఇటువంటి సహాయం కొంత ఊరటనిస్తుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశం, నర్సిములు, బీఆర్ఎస్ నాయకులు గుండప్ప, ఉప సర్పంచులు శివశంకర్ యాదవ్, మాణిక్యం యాదవ్, సంతోష్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. వైద్య ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందడంతో సాలోమణి కుటుంబానికి కొంత ఉపశమనం లభించనుంది.

# ఎల్‌నినో ప్రభావాలపై సీఎంసీ అప్రమత్తం నీటి పొదుపునకు పిలుపు

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 16 (సిరి న్యూస్):**

ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి నీటి లభ్యతపై ప్రభావం పడే అవకాశాల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) సూచించింది. నీటి వృథాను అరికట్టడంతో పాటు శుద్ధి చేసిన మురుగునీటిని తాగునీటికి సంబంధం లేని అవసరాలకు పునర్వినియోగించాలని కోరింది. మురుగునీటి శుద్ధి కేంద్రాలను పూర్తి సామర్థ్యంతో నిర్వహిస్తూ, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా శుద్ధి చేసిన నీటిని పార్కులు, మొక్కల పెంపకం, ల్యాండ్‌స్కేపింగ్ తదితర అవసరాలకు వినియోగించాలని సూచించింది. నిర్మాణ సంస్థలు, బిల్డర్లు కూడా అందుబాటులో ఉన్న శుద్ధి చేసిన నీటిని నిర్మాణ పనులకు ఉపయోగించే అవకాశాలను పరిశీలించాలని పేర్కొంది. అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాల నిర్వాహకులు నీటిని ఆదా చేసే పద్ధతులు పాటించాలని, వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలను సక్రమంగా నిర్వహించాలని కోరింది. గృహాలు, వాణిజ్య సంస్థలు నీటి లీకేజీలను వెంటనే అరికట్టి, అవసరానికి మించి నీటిని వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. నీటి సంరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని శుద్ధి చేసిన మురుగునీటి పునర్వినియోగాన్ని ప్రోత్సహించాలని, సుస్థిర సైబరాబాద్ నిర్మాణానికి సహకరించాలని సీఎంసీ పిలుపునిచ్చింది.

# తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**తూప్రాన్, అక్టోబర్ 16 సిరి న్యూస్**

తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. వైస్ చైర్మన్ కొక్కొండ సమత కాశిరెడ్డి మహిళా కౌన్సిలర్లు కుమారి చెలిమల ప్రియాంక బొడ్డు రాధ శ్రీనివాస్ బొడ్డు జ్యోష్న వేణు దుర్గం సబితా నగేష్ మున్సిపల్ రిసోర్స్ పర్సన్స్ బాలమణి విజయరెడ్డి శ్యామల ధన లక్ష్మి రాణి అంగన్ వాడి టీచర్ ఇందిరా మహిళా సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. 6 వ వార్డులో మహిళలతో కలిసి బతుకమ్మ ఆటపాటలతో సందడి చేసిన వైస్ చైర్మన్ కొక్కొండ సమత కాశిరెడ్డి ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బొంది రజని రవీందర్ గౌడ్ మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి ప్రతీకగా ఆడబిడ్డల ఆత్మగౌరవానికి బతుకమ్మ పండుగ నిదర్శనమని తొమ్మిది రోజుల పాటు ప్రకృతిలో లభించే రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి ఆడబిడ్డలు ఆనందంగా జరుపుకుంటారని, బతుకమ్మ పండుగ తెలంగాణకే ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిందని తెలిపారు



# పోషణ మహోత్సవంలో సోమక్కపేట పాఠశాలకు బెస్ట్ అవార్డు



- **ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు**
- **ఎంఈఓ పి.విట్టల్ కు అవార్డు ప్రధానం చేసిన జిల్లా కలెక్టర్**

**చిలిపిచెడ్ అక్టోబర్ 16 (సిరి న్యూస్)**

సెప్టెంబర్ నిర్వహించిన పోషణ మహోత్సవంలో భాగంగా న్యూట్రిషన్ డే కార్యక్రమంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు గాను జిల్లా స్థాయిలో సోమక్కపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బెస్ట్ అవార్డు లభించింది అవార్డును జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ మండల విద్యాశాఖ అధికారి (MEO) విట్టల్ అందించారు విద్యార్థుల్లో పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం, సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించడం వంటి అంశాల్లో న్యూట్రిషన్ డే కార్యక్రమం కీలక పాత్ర పోషించింది. ఈ కార్యక్రమంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లా స్థాయిలో ఉత్తమ గుర్తింపు పొందడం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషికి ఉంది అన్నారు విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. విజయంపై ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# అంబరాన్నింటిన బతుకమ్మ సంబరాలు

- **తహసిల్దార్ కార్యాలయంలో కమనీయ తెలంగాణ సంస్కృతి**

**అమీన్పూర్ అక్టోబర్ 16 సిరి న్యూస్**



తహసిల్దార్ కార్యాలయంలో సాధారణంగా రికార్డులు, అర్జీలు, ప్రజల సమస్యలతో బిజీ బిజీగా ఉండే వాతావరణముంటుంది. అలాంటి చోట బతుకమ్మ పండుగ ను ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన బతుకమ్మలకు తహసిల్దార్ వెంకటేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. కార్యాలయంలో మహిళా ఉద్యోగులందరూ ఐక్యంగా సాంప్రదాయ దుస్తులో హాజరై బతుకమ్మ సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. మురిపించిన పూల అమరిక, తంగేడు, గునుగు, చామంతి, గులాబీ, బంతి పూలతో ఆఫీస్ ఆవరణలో ఆకర్షణీయమైన బతుకమ్మలను స్వయంగా పేర్చి పండుగ శోభను తెచ్చారు. ఆకట్టుకున్న బతుకమ్మ ఆటలు, ఆఫీస్ విధుల ఒత్తిడిని పక్కనపెట్టి మహిళా సిబ్బంది అందరూ ఒకే వలయంగా ఏర్పడి జానపద పాటలకు అనుగుణంగా బతుకమ్మ ఆడడం విశేషంగా నిలిచింది. సమైక్యత సాంస్కృతిక బంధం, హోదాలు రాతకోతలు సరిహద్దులు దాటి ఒకే కుటుంబంలో పండుగ చేసుకోవడం ద్వారా ఉద్యోగుల మధ్య ఐక్యత సోదరీబావం మరింత బలపడ్డాయని పేర్కొన్నారు. సందర్భంగా తహసిల్దార్ వెంకటేష్ మాట్లాడుతూ.... తెలంగాణ సంస్కృతికి ప్రతీక ప్రకృతిని పూలను పూజించే తెలంగాణ విశిష్ట సంస్కృతికి బతుకమ్మ పండుగ నిదర్శనమని ఇటువంటి వేడుకలు ఉద్యోగుల మధ్య సోదర భావని పెంచుతాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# 6 లక్షల రూపాయలతో లక్ష్మీదేవిగా అలంకరణ

**సదాశివపేట. అక్టోబర్ 16. (సిరిన్యూస్)**



సదాశివపేట లోని శ్రీ కన్యక పరమేశ్వరి మందిరంలో శరన్నవరాత్రులలో భాగంగా శుక్రవారం నాడు లక్ష్మీ దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 6 లక్షల రూపాయలతో అమ్మవారికి అలంకరించడం జరిగింది. శ్రీ కన్యక పరమేశ్వరి ఆలయంలో కుంకుమార్చన, లలిత సహస్రనామములు, మధ్యాహ్నం హారతి, పాల్గొన్న భక్తులందరికీ మహా ప్రసాదం వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# గుమ్మడిదల మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

- **బ్యాంకు రుణాలు మాఫీ చేయాలి**
- **రైతులకు సబ్సిడీలు కేటాయించాలి**

**గుమ్మడిదల, అక్టోబర్ 16 (సిరి న్యూస్):**



గుమ్మడిదల మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి, రైతులకు బ్యాంకు రుణాలను మాఫీ చేయడంతో పాటు వ్యవసాయానికి అవసరమైన సబ్సిడీలు కేటాయించాలని సంగారెడ్డి జిల్లా రైతు సమాఖ్య ఉపాధ్యక్షుడు మద్దుల బాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామంలో పంటలను పరిశీలించేందుకు వచ్చిన రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జిల్లా నోడల్ అధికారి వాణి ప్రసాద్‌కు రైతులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. మండల పరిధిలో సకాలంలో వర్షాలు కురవకపోవడంతో వరి, మొక్కజొన్న, పత్తి, కూరగాయల పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడం, తక్కువ వోల్టేజీ సమస్యల కారణంగా మోటార్లు కాలిపోతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితులు, విద్యుత్ సమస్యలు కలిసి పంటల సాగుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. పంటలు చేతికందక, పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేక రైతులు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారని వినతిపత్రంలో వివరించారు. బ్యాంకుల్లో పంట రుణాలు, వ్యవసాయ రుణాలు తీసుకున్న రైతులు వాటిని తిరిగి చెల్లించలేని దుస్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతు కుటుంబాలు మరింత సంక్షోభంలో పడకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. గుమ్మడిదల మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి, రైతుల బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని, పంటల సాగుకు అవసరమైన విద్యుత్‌ను సక్రమంగా సరఫరా చేయాలని కోరారు. వ్యవసాయ మోటార్లకు తక్కువ వోల్టేజీ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, పంటల సాగుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రైతులను ఆదుకునేందుకు తగిన సబ్సిడీలు, ఆర్థిక సహాయం అందించి వ్యవసాయాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తక్షణ పరిష్కారం చూపాలని మద్దుల బాల్‌రెడ్డితో పాటు వినతిపత్రం సమర్పించిన రైతులు విజ్ఞప్తి చేశారు.

# మన సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ



**కొల్చారం అక్టోబర్16 (సిరి న్యూస్)**

మన సాంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక అని సహన స్వచ్ఛంద సంస్థ అడ్వైజర్ సత్యనారాయణ అన్నారు మండల కేంద్రమైన కొల్చారంలో గ్రామ మహిళల చేత బతుకమ్మ పండుగ విశిష్టత మన సాంప్రది సాంప్రదాయాలకు పెట్టింది పేరు బతుకమ్మ పండుగ అని అన్నారు కొంచారం ప్రధాన వీధుల వద్ద బతుకమ్మ ఆడుతున్న ఆడ పడుచులకు దసరా బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు నేడు భారతదేశ వ్యాప్తంగా ప్రపంచ దేశాలలో సైతం బతుకమ్మ పండుగ ఆడుతున్నారని దేశానికి బతుకమ్మ పండుగ గర్వకారణమని అన్నారు ఈ కార్యక్రమంలో వాలంటర్ సాతల్లి నరేష్ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయలేని

# అసమర్థ ప్రభుత్వం



- **నష్టపోయిన రైతులను ఆర్థికంగా ఆదుకోవాలి ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి***

**నర్సాపూర్ అక్టోబర్ 16 (సిరి న్యూస్)**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కరెంట్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని నర్సాపూర్ ఎమ్మెల్యే శ్రీమతి వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయలేని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. ఎండిపోతున్న పంటలను కాపాడడం, నష్టపోయిన రైతులను ఆర్థికంగా ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పెట్టుబడులు వృథాగా అవుతున్నాయి బీఆర్ఎస్ ప్రభుత్వం భద్రాద్రి, యాదాద్రి వంటి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా విద్యుత్ రంగాన్ని బలోపేతం చేశారని ప్రస్తుతం కరెంట్ కోతలకు కారణాలు చెప్పాలని విద్యుత్ ఉత్పత్తి, బొగ్గు సరఫరాపై ముందస్తు ప్రణాళిక లేకపోవడం సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి, నిల్వలు, సరఫరాపై పూర్తి వివరాలను వెల్లడించాలని కోరారు. సింగరేణిలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని, సంస్థ వాటాల విక్రయం లేదా ప్రైవేటీకరణకు సంబంధించిన ప్రతిపాదనలపై ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని అన్నారు. కరెంట్ కోతల కారణంగా పంటలు ఎండిపోయి, పెట్టుబడులు పెట్టి నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆర్థికంగా ఆదుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.పంట నష్టాలపై సమగ్ర సర్వే నిర్వహించి, నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించాలని కాలిపోయిన మోటార్లు, దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే మరమ్మతు చేయించి, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సమస్యను పరిష్కరించకుండా అధికారులపై చర్యలు తీసుకోవడం వల్ల ప్రయోజనం లేదని, ప్రభుత్వం తన బాధ్యతను గుర్తించి రైతులకు సక్రమంగా కరెంట్ అందించేలా తక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని రైతుల సమస్యలను పరిష్కరించే వరకు బీఆర్ఎస్ పార్టీ వారి పక్షాన పోరాడుతుందని తెలిపారు.

# సరస్వతీ దేవి అలంకరణలో భద్రకాళి అమ్మవారు

**గుమ్మడిదల, అక్టోబర్ 16(సిరి న్యూస్):**



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో శుక్రవారం ఆరో రోజు భద్రకాళి అమ్మవారు సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన సౌకర్యం కల్పించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నారు.
ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారు మహాలక్ష్మీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# ఖరీఫ్ పంటల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి





- **యాసంగిలో ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి**
- **అధికారులకు రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ సూచన**

**గుమ్మడిదల, అక్టోబర్ 16 (సిరి న్యూస్):**

ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటలు చేతికొచ్చే వరకు వాటిని కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి జిల్లా నోడల్ అధికారి వాణి ప్రసాద్ అధికారులకు సూచించారు. శుక్రవారం గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట గ్రామంలో అదనపు కలెక్టర్ టి.ఎల్. సంగీతతో కలిసి ఆమె క్షేత్రస్థాయిలో పర్యటించారు. గ్రామంలో సాగు చేస్తున్న పత్తి, కంది, టమాట పంటలను పరిశీలించారు. పత్తి సాగు చేస్తున్న రైతు బాల్‌రెడ్డితో మాట్లాడి పంటల ప్రస్తుత పరిస్థితి, నీటి లభ్యత, సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వాణి ప్రసాద్ మాట్లాడుతూ రాబోయే యాసంగి సీజన్‌లో నీటి లభ్యత, భూగర్భ జలాల పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని రైతులు ఆరుతడి పంటలను ఎంపిక చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. నీటి లభ్యతను ముందుగానే అంచనా వేయకుండా వరి సాగు చేపట్టి రైతులు నష్టపోకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని, నీటి వృథాను అరికట్టడంతో పాటు అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వ శాఖల సమన్వయంతో పాటు ప్రజలు, రైతుల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు.

**ఉమ్మడి జిల్లా అధికారులతో సమీక్ష**

గుమ్మడిదల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలకు చెందిన సంబంధిత శాఖల అధికారులతో వాణి ప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుత పంటల పరిస్థితి, వర్షపాతం, తాగునీటి వనరులు, విద్యుత్ సరఫరా, పశుగ్రాసం లభ్యతతో పాటు భవిష్యత్తులో తలెత్తే సమస్యలను ఎదుర్కొనేందుకు రూపొందించాల్సిన ముందస్తు కార్యాచరణ ప్రణాళికపై అధికారులతో చర్చించారు.వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలవారీగా పంటల పరిస్థితిని పరిశీలించి, పంటల రక్షణకు రైతులకు తగిన సూచనలు అందించాలని ఆదేశించారు. జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల స్థాయి, బోర్లలో నీటి లభ్యత, విద్యుత్ సరఫరా పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ రైతులకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. గ్రామాలవారీగా తాగునీటి అవసరాలను గుర్తించడంతో పాటు నీటి సమస్యలు తలెత్తే ప్రాంతాలను ముందుగానే గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ సమావేశంలో సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల అదనపు కలెక్టర్లు సంగీత, లక్ష్మి కిరణ్, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులు, సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి, గుమ్మడిదల తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బగలాముఖి శక్తిపీఠం లో ప్రత్యేక పూజలు



- **జిల్లా జాయింట్ కలెక్టర్ నాగేష్**

**శివంపేట అక్టోబర్ 16( సిరి న్యూస్ )**

శివంపేట మండలంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రంగా నిలిచిన శ్రీ భగలాముఖి శక్తి పీఠం ను మెదక్ జిల్లా జయింట్ కలెక్టర్ నాగేష్ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకున్నారు. అంతకుముందు శ్రీ భగలాముఖి అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర్లు శర్మ జాయింట్ కలెక్టర్ నాగేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భగలాముఖి శక్తిపీఠం స్థల దాత, మాజీ సర్పంచ్ పబ్బా రమేష్ గుప్తా, శివంపేట గ్రామ సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మరియు బగలాముఖి శక్తిపీఠం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు కష్టాలు లేకుండా దీవించమ్మా



- దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్
- ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లింపు

**గుమ్మడిదల, అక్టోబర్ 16 (సిరి న్యూస్):**
దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ అమ్మవారిని మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ దర్శించుకున్నారు. వార్డు కౌన్సిలర్ నర్సంపల్లి రాజిరెడ్డి ఆహ్వానం మేరకు ఆలయానికి చేరుకున్న ఆయనతోపాటు పలువురు వార్డు కౌన్సిలర్లు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ దుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులతో గుమ్మడిదల మున్సిపాలిటీ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని, గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. పండుగలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతోపాటు ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు



- ఎమ్మెల్యే చింత ప్రభాకర్.

**సదాశివపేట. అక్టోబర్ 16. (సిరి న్యూస్)**
సదాశివపేటలోని గాంధీ చౌక్ వద్ద జై భవాని యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని, అనావృష్టి తొలగించి, వర్షాలు రావాలని వేడుకోవడం జరిగిందన్నారు. జై భవాని యూత్ గౌరవాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఆకుల శివ, అధ్యక్షులు కోవూరు శంకర్ గౌడ్, జై భవాని యూత్ సభ్యులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, శ్రీధర్ రెడ్డి, చింత సాయినాథ్, చీల మల్లన్న, నగేష్, కౌన్సిలర్ వైశాలి నాగరాజు గౌడ్, దిద్దిగే వినోద్, కొత్రికే సాయిరాజ్, తంగెడ్పల్లి లక్ష్మణ్, కంది మల్లేశం, పెద్ద గౌడ్, మల్లికార్జున శంకర్, కొత్త రామన్న, కోడూరు అంజయ్య తదితర స్థానిక నాయకులు, మహిళలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించిన ఆవుల రాజిరెడ్డి



**కొల్చారం అక్టోబర్ 16 (సిరి న్యూస్)**
కొల్చారం మండల పరిధిలోని చిన్న ఘనాపూర్ ప్రయాణికుల గ్రామ ప్రజల ప్రయోజనం కోసం బస్సు షెల్టర్ ను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి శుక్రవారం నాడు లాంఛనంగా ప్రారంభించారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో గనాపూర్ పర్యటనలో ఇందిరమ్మ ఇళ్లకు గృహప్రవేశం నిర్వహించారు అనంతరం సిసి రోడ్డు పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 6 గ్యారంటీలతోపాటు ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టిందని ప్రతి పేద కుటుంబానికి పండుగ వాతావరణంలో ఇల్లనిర్మానం నర్సాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా చురుగ్గా కొనసాగుతున్నాయని గత ప్రభుత్వం కుటుంబ పాలనలో విసిగి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దిమ్మే పై ఉన్నందున సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యాయి ఆయన అన్నారు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తున్నారని మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చురుగ్గా కొనసాగుతుందని అన్నారు మళ్లీ వచ్చేది రేవంత్ రెడ్డి సర్కార్ అని ధీమా వ్యక్తం చేశారు. ఓడిపోయిన టిఆర్ఎస్ గవర్నమెంట్ వై ప్రజలు దూరమయ్యారని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలతో పాటు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేనిని అన్నారు ఈ కార్యక్రమంలో ఘనాపూర్ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి అంసన్పల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ పాండు నాయకులు రమేష్ వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డ్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గ్రామా అబివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నాం

- పండగ వేల నీటి సమస్య లేకుండా పనిచేస్తా
- ఏదులపల్లి గ్రామ సర్పంచ్ చందన శ్రీనివాస్







**వెల్దుర్తి, అక్టోబర్ 16,(సిరి న్యూస్):**
గ్రామాభివృద్ధే లక్ష్యంగా, రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తున్నామని వెల్దుర్తి మండలం ఏదులపల్లి గ్రామ సర్పంచ్ చందన శ్రీనివాస్ తెలిపారు. సద్దుల బతుకమ్మ అలాగే దసరా పండుగ సందర్భంగా గ్రామం లో నీటి సమస్య లేకుండా బోరు మోటర్ రిపేర్ చేయించి సంబంధిత పైప్ లైన్ కూడా మరమ్మత్తు చేయించామని వారు తెలిపారు. అలాగే గ్రామాభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత సమష్టిగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అధికారంలో లేకపోయినా, అధికారులతో సమన్వయం చేసుకుంటూ నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత రెడ్డి సహాయ సహకారంతో గ్రామం నకు నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాని వారు పేర్కొన్నారు. పండుగ వేళ గ్రామస్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా కృషి చేస్తానని వారు తెలిపారు.

# బీఆర్ఎస్ వైపు యువత అడుగులు

- -గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ సాయిబాబా సమక్షంలో భారీ చేరికలు

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 16 (సిరి న్యూస్):**
శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు పెరుగుతోందని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. గచ్చిబౌలి డివిజన్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో నల్లగండ్ల గ్రామానికి చెందిన సుమారు 100 మంది యువత పార్టీలో చేరారు. శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా సమక్షంలో, నల్లగండ్ల డివిజన్ సీనియర్ నాయకులు రాగం జంగయ్య యాదవ్, రాగం హరిశంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వం, కేటీఆర్ యువతకు అందిస్తున్న ప్రోత్సాహంతో యువత స్వచ్ఛందంగా పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. పార్టీలో చేరిన వారికి తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. అనంతరం యువతకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన యువత మాట్లాడుతూ సాయిబాబా నాయకత్వంలో, రాగం జంగయ్య యాదవ్ సహకారంతో నల్లగండ్ల గ్రామ



అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగండ్ల డివిజన్ సీనియర్ నాయకులు చెన్నం రాజు, భిక్షపతి యాదవ్, శంకరి రాజు ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, సాయికుమార్, కిషోర్, సాయి శివ, విలాష్, మహేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్‌లో ఆక్రమణదారుల నుంచి ప్రభుత్వ భూమికి విముక్తి

- రూ.400 కోట్ల విలువైన రెండు ఎకరాలకు పైగా భూమిని స్వాధీనం చేసుకున్న హైడ్రా

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 16 (సిరి న్యూస్):**
ప్రభుత్వ భూముల ఆక్రమణలపై హైడ్రా మరోసారి భారీ చర్యలు చేపట్టింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మాదాపూర్ పరిధిలోని ఖానామేట్ గ్రామంలో ఆక్రమణకు గురవుతున్న రెండు ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని అధికారులు రక్షించారు. రెవెన్యూ అధికారుల విజ్ఞప్తి మేరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో రంగంలోకి దిగిన హైడ్రా బృందాలు ఆక్రమణదారులు ఏర్పాటు చేసిన రేకుల షెడ్లను తొలగించాయి. అనంతరం భూమి చుట్టూ నీలిరంగు షీట్లతో కంచె ఏర్పాటు చేసి, అది ప్రభుత్వ భూమి




అని తెలియజేస్తూ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ భూమిని ఆక్రమించుకుని ప్రహరీ గోడ నిర్మించేందుకు గతంలో కొందరు ప్రయత్నించగా, రెవెన్యూ అధికారులు అడ్డుకునే క్రమంలో తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. పలుమార్లు ప్రయత్నించినా ఆక్రమణలను అడ్డుకోవడం సాధ్యం కాకపోవడంతో అధికారులు హైడ్రాను ఆశ్రయించారు. ఈ భూమికి సంబంధించిన వివాదంలో ప్రభుత్వానికి అనుకూలంగా న్యాయపరమైన తీర్పు వెలువడిన నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఆదేశాలతో అధికారులు చర్యలు చేపట్టారు. సకాలంలో స్పందించి కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల చెర నుంచి కాపాడటంతో స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది.

# శిల్పారామంలో ఆకట్టుకుంటున్న ఆదివాసీ ఆది బజార్..

- కూచిపూడి నృత్య ప్రదర్శనలు

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 16 (సిరి న్యూస్):**
మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న ఆదివాసీ ఆది బజార్ ట్రైబల్ మేళా సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఆదివాసీ కళాకారులు, చేతివృత్తుల వారు తీసుకొచ్చిన వివిధ రకాల ఉత్పత్తులు, సంప్రదాయ వస్తువులు సందర్శకులను ఆకర్షిస్తున్నాయి. ఈ సందర్భంగా బెంగళూరు నుంచి విచ్చేసిన శ్రీమతి చోళమండలం దివ్య తన శిష్య బృందంతో వినాయక కౌతం, పురందరదాస కీర్తన, అన్నమాచార్య కీర్తన, కుండపై నృత్యం, మామవతు శ్రీ సరస్వతి, దుర్గ తరంగం తదితర అంశాలను ప్రదర్శించి అలరించారు.అలాగే శ్రీమతి చేతన రవి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనతో ప్రేక్షకులను మెప్పించింది. గణేశ కృతి, బ్రహ్మాంజలి, అంబ స్తవం, కామాక్షి స్తుతి, ఓంకార రూపిణి, నమస్తే శరణ్యే తదితర అంశాలను కళాకారులు కిరణ్మయి, కీర్తి, సౌమ్య, ధరణి, యమున, శ్రీహర్షిత, మృదుల తదితరులు అద్భుతంగా ప్రదర్శించారు. సంప్రదాయ నృత్యాలు, ఆదివాసీ ఉత్పత్తుల ప్రదర్శనతో శిల్పారామంలో సందడి నెలకొంది.



# నీలం మధుకు బీసీ కోటాలో ఎమ్మెల్సీ పదవి కల్పించాలి

- బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న నాయకుడికి అవకాశం ఇవ్వాలి
- రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ఎంఆర్ గుమ్మడిదల మండల సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఆగం వెంకటేష్ ముదిరాజ్ విజ్ఞప్తి

**గుమ్మడిదల, అక్టోబర్ 16 (సిరి న్యూస్):**
బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నీలం మధు ముదిరాజ్‌కు బీసీ కోటాలో ఎమ్మెల్సీ పదవి కల్పించాలని ఎన్ఎంఆర్ గుమ్మడిదల మండల సోషల్ మీడియా ఇన్‌చార్జ్, కొత్తపల్లి గ్రామానికి చెందిన ఆగం వెంకటేష్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ, సామాజిక అభ్యున్నతి కోసం పనిచేస్తున్న నీలం మధుకు సముచిత



అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆగం వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ నీలం మధు ముదిరాజ్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల సమస్యల పరిష్కారానికి, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతున్న నాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉందన్నారు. ప్రజా సేవ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న నీలం మధుకు ఉన్నత స్థాయి పదవి కల్పించడం ద్వారా మరింత విస్తృతంగా ప్రజలకు సేవ చేసే అవకాశం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో గవర్నర్ కోటాలో ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ పదవిని బీసీ సామాజిక వర్గానికి చెందిన నీలం మధు ముదిరాజ్‌కు కేటాయించేలా ప్రభుత్వం సానుకూలంగా ఆలోచించాలని కోరారు. బీసీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగడంతోపాటు, ముదిరాజ్ సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యం లభించేలా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న నాయకులకు రాజకీయ అవకాశాలు కల్పించడం ద్వారా ఆయా వర్గాల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు మరింత అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పేద ప్రజలకు వివిధ రూపాల్లో సేవలు అందిస్తూ, ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న నీలం మధు ముదిరాజ్‌కు రాష్ట్ర ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు. బీసీల అభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుని, నీలం మధుకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# తపాలా శాఖ అభివృద్ధికి ఉద్యోగులు కృషి చేయాలి

- **సంగారెడ్డి డివిజన్ పోస్టల్ ఎస్పీ బి. అంబేద్కర్ రాజు**

**కోహిర్, అక్టోబర్ 16 (సిరి న్యూస్):**




తపాలా శాఖ అభివృద్ధికి ఉద్యోగులు సమష్టిగా కృషి చేయాలని సంగారెడ్డి డివిజన్ పోస్టల్ ఎస్పీ బి. అంబేద్కర్ రాజు సూచించారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా కోహిర్ సబ్ పోస్టాఫీసులో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా తపాలా సేవలను, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. శాఖ అందిస్తున్న వివిధ పొదుపు పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాల్సిన బాధ్యత గ్రామీణ తపాలా ఉద్యోగులపై ఉందని పేర్కొన్నారు. బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్లు, గ్రామీణ డాక్ సేవక్‌లు ప్రజలకు పథకాలపై అవగాహన కల్పిస్తూ సేవలను చేరువ చేయాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రతి బ్రాంచ్ పోస్టాఫీసు పరిధిలో 600 పొదుపు ఖాతాలు తెరిపించడంతోపాటు రూ.4 లక్షల బీమా ప్రీమియం సేకరించాలని సూచించారు.

ఉద్యోగులందరూ సమష్టిగా పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. జహీరాబాద్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ బి. రత్నయ్య మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులు శాఖకు మూలస్తంభాలని అన్నారు. బ్రాంచ్ పోస్టాఫీసుల మనుగడ, అభివృద్ధిలో వారి పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఉద్యోగులు తమ సంక్షేమాన్ని, శాఖ పురోగతిని దృష్టిలో ఉంచుకుని అంకితభావంతో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సబ్ పోస్ట్‌మాస్టర్ మనీష్, మెయిల్ ఓవర్‌సీర్లు డి. శ్రీనివాస్, కిషన్, బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్లు, గ్రామీణ తపాలా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో ఘనంగా ఆత్మీయ అలైబలై..





- **తెలంగాణ సాధన కోసం కృషి చేసిన వారంతా ఒకే వేదిక పైకి.**
- **పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన ఉద్యమకారులు**
- **మాజీ ఎంపీపీ గుండా ఎల్లం ప్రత్యేక చొరవతో విజయవంతమైన ఆత్మీయ సమ్మేళనం.**
- **కార్యక్రమానికి ముఖ్య అతిథిగా**
- **హాజరైన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.**

**రామాయంపేట, అక్టోబర్ 16 (సిరి న్యూస్)**

మెదక్ జిల్లా రామాయంపేట మెహర్ సాయి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నాడు తెలంగాణ ఉద్యమకారులు, పునర్నిర్మాణ యోధుల ఆత్మీయ అలైబలై వేడుక శోభాయమానంగా జరిగింది. రామాయంపేట మాజీ ఎంపీపీ గుండా ఎల్లం ప్రత్యేక చొరవతో ఈ ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలైనా అర్పించేందుకు సిద్ధపడిన యోధులంతా ఒకే వేదికపైకి రావడం విశేషం.దసరా పండుగ వేళ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ఉద్యమ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఏళ్ల తరబడి కలిసి పోరాడిన సహచరులు ఒకరినొకరు ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రామాయంపేట పట్టణంలో మునుపెన్నడూ లేని విధంగా ఒక గొప్ప భావోద్వేగపూరిత, స్నేహపూర్వక వాతావరణం నెలకొంది. ఉద్యమ తొలి, మలి దశల్లో పడిన కష్టాలను, సాధించిన విజయాలను నాయకులు ప్రసంగించారు.ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర కల నెరవేరేందుకు ప్రతి ఒక్కరూ చేసిన త్యాగా ఆనాడు సంగారెడ్డి, హైదరాబాద్, సికింద్రాబాద్, జూబ్లీహిల్స్ ప్రాంతాలకు బస్సులు మారుతూ పడిన ప్రయాణ ఇబ్బందులను గుర్తుచేసుకున్నారు.రాత్రింబవళ్లు తేడా లేకుండా కంటిమీద కునుకు లేకుండా ఉద్యమ బాటలో నడిచిన రోజులను భావోద్వేగంతో నెమరువేసుకున్నారు.సకల జనుల సమ్మె ద్వారా రవాణా ప్రభుత్వ వ్యవస్థలన్నింటినీ నిలిపివేసి కేంద్రం మెడలు వంచిన తీరును కొనియాడారు.ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలు ఏకమై పోరాడడం వల్లే ప్రత్యేక తెలంగాణ సాధ్యమైందని స్పష్టం చేశారు.బతుకమ్మ సంబరాలు, మన సంస్కృతే ఆయుధంగా ఉద్యమాన్ని ప్రపంచ నలుమూలలకూ చాటామని పేర్కొన్నారు.ఉద్యమంలో వంద మంది పోరాడితే అందులో 90 మంది నష్టపోయారని కేవలం 10 మందికి మాత్రమే ఫలాలు దక్కాయన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.పదవులు వచ్చినా రాకపోయినా స్వరాష్ట్ర సాధనే తమ అందరి జీవిత ఆశయమని సభికులు ముక్తకంఠంతో చాటారు. ఇప్పుడు సాధించుకున్న తెలంగాణను బంగారు బాటలో నడిపించేందుకు అందరం పునర్నిర్మాణంలో భాగస్వాములం కావాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఉద్యమకారుల త్యాగాలను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.ఉద్యమంలో భాగస్వాములైన ప్రతి ఉద్యోగికి, ఉద్యమకారునికి సముచిత న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఆనాడు అన్ని పార్టీలు కలిసి పోరాడినట్లే, నేడు కూడా అభివృద్ధి కోసం కలసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన బానాపురం మధుసూదన్ రెడ్డి, రమాశర్మ, నర్సింహా రెడ్డి, రామచంద్రన్ వేదికపై తమ అనుభవాలను పంచుకున్నారు. ప్రముఖ నాయకులు వసంత రెడ్డి, రామచంద్ర రెడ్డి, షాజలుద్దీన్ తదితరులు పాల్గొని ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు.సుదీర్ఘ కాలం తర్వాత పాత సహచరులను కలవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని ప్రతి ఒక్కరూ ఆనందం వ్యక్తం చేశారు. ఉద్యమంలో ప్రాణాలు సైతం లెక్కచేయక పోరాడిన వీరులను పొన్నాడలతో శాలువాలతో సన్మానించారు. కష్ట సమయాల్లో అండగా నిలిచిన మిత్రులను గౌరవించుకోవడం తమ బాధ్యత అని నిర్వాహకులు తెలిపారు. ఇటువంటి ఆత్మీయ కలయికలు ఉద్యమకారులలో నూతన ఉత్సాహాన్ని ఐక్యతను నింపుతాయని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా ఉద్యమకారుల సంక్షేమం కోసం ఉమ్మడిగా పోరాడాలని నాయకులు నిశ్చయించుకున్నారు. సమయాభావం ఉన్నప్పటికీ వేడుకలో పాల్గొని పాత జ్ఞాపకాలను పంచుకోవడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. చివరగా ఉద్యమ వీరులందరూ ఏకమై జై తెలంగాణ నినాదాలతో రామాయంపేట వీధులను మార్మోగిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు ప్రజా ప్రతినిధులు వివిధ ప్రాంతాలకు చెందిన తెలంగాణ ఉద్యమ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు

- **పూలను దైవాలుగా కొలిచే పండుగ బతుకమ్మ కలెక్టర్**
- **గౌరీమాతకు పూజలు నిర్వహించిన మహిళా ఉద్యోగులు**
- **మహిళల ఆటపాటలతో సందడిగా మారిన కలెక్టరేట్..**
- **మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ అక్టోబర్,16(సిరి న్యూస్)**





పూలనే దైవాలుగా కొలిచే పండుగ బతుకమ్మ అని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు.మెదక్ జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ వేడుకకు అట్టహాసంగా ఏర్పాట్లు చేశారు.మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ అదనపు కలెక్టర్ నగేష్, ఇతర జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు జిల్లా యంత్రాంగం భాగస్వాములైన ఈ వేడుకతో కలెక్టరేట్ ప్రాంగణం సరికొత్త శోభతో ఉట్టిపడింది. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి,గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి.ప్రకృతిని ఆరాధించే ఈ వేడుక ఔన్నత్యం ఆవిష్కృతం అయ్యేలా,అన్ని శాఖలకు చెందిన అధికారులు ,సిబ్బంది అనే తేడా లేకుండా మహిళా ఉద్యోగులు,ఐకేపీ, మెప్మా మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకకు వన్నెలద్దారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. మహిళలను శక్తి స్వరూపిణులుగా గౌరవించే గొప్ప సంస్కృతి తెలంగాణ సొంతమని అన్నారు .పూలను దైవాలుగా కొలుస్తూ ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు,సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ వేడుకలకు విచ్చేసి విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులకు, మహిళలకు జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలలో అన్ని శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

- **జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు.**

**మెదక్ అక్టోబర్,16(సిరి న్యూస్)**



జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ,ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు,సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలు చేసుకున్నారు. తెలంగాణ ప్రకృతి అందాలు, ఆచార సంప్రదాయాలు ఉట్టిపడేలా వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. పోలీసు కుటుంబ సభ్యుల ఆటపాటలు, సందడితో జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. విధి నిర్వహణలో నిరంతరం నిమగ్నమయ్యే పోలీసు సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో కలిసి ఒకచోట చేరి ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ పండుగను జరుపుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డియస్పి ప్రసన్న కుమార్, సీఐ లు సందీప్ రెడ్డి,జర్జ్, కృష్ణ మూర్తి ,శైలేందర్, రామ కృష్ణ,మహిళా సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రి పూజ లో భాగంగా సమ్మక్క సారక్క దేవాలయంలో ప్రత్యేక పూజలు.!

- **పూజారి రెడ్డిపల్లి శశి కల,నరసింహులు!!**

**శివంపేట అక్టోబర్ 16 ( సిరి న్యూస్ )**



శివంపేట మండల కేంద్రంలోని లక్ష్మాపూర్ గ్రామ శివారు దగ్గర దట్టమైన అడవి ప్రాంతంలో వెలసిన సమ్మక్క సారక్క దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సమ్మక్క సారక్క దేవాలయంలో ప్రత్యేక పూజలు పూజారి రెడ్డిపల్లి శశికళ నర్సింలు పుణ్య దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని అన్నారు.

# 12 ఏళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ నిందితుడి అరెస్ట్

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 16 (సిరి న్యూస్):**

గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో 12 ఏళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన నీరజ్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. బాధిత బాలిక కుటుంబం నివసిస్తున్న అద్దె భవనంలోనే ఉంటున్న నీరజ్ ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి సెప్టెంబర్ 18న ఉదయం 9.30 గంటల సమయంలో వట్టినాగులపల్లిలోని ఇందిరమ్మ కాలనీలో ఓ గదికి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడినట్లు బాలిక వెల్లడించింది. ఈ మేరకు బాలిక తండ్రి అక్టోబర్ 16న ఇచ్చిన ఫిర్యాదుతో క్రైమ్ నంబర్ 1865/2026 కింద బీఎన్ఎస్ సెక్షన్ 65(1), పోక్సో చట్టంలోని సెక్షన్ 5, 6 ప్రకారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# బతుకమ్మ వేడుకలకు ముస్తాబవుతున్న సంగారెడ్డి కింది బజార్ చెరువు కట్ట



- **ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి, తోపాజీ అనంత్ కిషన్**
- **రేజింతల్‌లో బతుకమ్మ ఘాట్ ప్రారంభించిన నిర్మలా జగ్గారెడ్డి**
- **వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా 32 అడుగుల భారీ బతుకమ్మ**
- **16 టన్నుల స్టీల్, 8 టన్నుల పూలతో అద్భుతమైన ఏర్పాట్లు**

**సంగారెడ్డి, సిరి న్యూస్**

తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలను పురస్కరించుకుని సంగారెడ్డి పట్టణంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. సంగారెడ్డి పట్టణంలోని చారిత్రాత్మక మహబూబ్ సాగర్ (కింది బజార్) చెరువు కట్టపై ఘనంగా జరగనున్న బతుకమ్మ వేడుకలకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్ పరిశీలించారు. చెరువు కట్ట పొడవునా చేపడుతున్న విద్యుద్దీపాలంకరణ, భద్రతా చర్యల్లో భాగంగా ఏర్పాటు చేస్తున్న బారికేడ్ల పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసారి మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బతుకమ్మల నిమజ్జనం కోసం ప్రత్యేకంగా రెండు ఘాట్లను సిద్ధం చేస్తున్నామని, మెట్లకు రంగులు వేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఇటీవలి వినాయక నిమజ్జనానికి సంబంధించిన అవశేషాలను పూర్తిగా తొలగించి చెరువు కట్టను సుందరీకరించినట్లు మున్సిపల్ సిబ్బంది వివరించారు.

**32 అడుగుల భారీ బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణ**

ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రత్యేక ఆకర్షణగా 32 అడుగుల ఎత్తైన భారీ బతుకమ్మను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. దీని తయారీ కోసం ఏకంగా 16 టన్నుల స్టీల్‌ను, అలంకరణ కోసం 8 టన్నుల పూలను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు పూర్తి వినోదం, భద్రత కల్పించేందుకు వేడుక జరిగే ప్రాంతంలో 5 డీజే పాయింట్లు, ఘాట్ల వద్ద 5 లైటింగ్ టవర్లతో సహా మొత్తం 18 లైటింగ్ టవర్లను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే 32 అడుగుల భారీ స్క్రీన్, ఆకర్షణీయమైన లేజర్ లైటింగ్ షోతో పాటు చెరువు కట్ట చుట్టూ పటిష్టమైన బారికేడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ పరిశీలనా కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్‌తో పాటు నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్, మహేష్ ముదిరాజ్, శ్రీహరి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మరోవైపు సదాశివపేట మండలం రేజింతల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన బతుకమ్మ ఘాట్‌ను ప్రముఖ నాయకురాలు నిర్మలా జగ్గారెడ్డి గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిద్ధన్న, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్‌లు గడీల ఆశిరెడ్డి, నందికంది విజయ్ భాస్కర్ రెడ్డి, ఇశ్రితబాద్ అనితా శ్రీనివాస్, స్థానిక మండల నాయకులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలకు స్వాగతం పలికారు.

# అమ్మవారికి మహిళల సామూహిక హారతి

- **సరస్వతి దేవి రూపంలో అమ్మవారి దర్శనం**

**పెద్ద శంకరంపేట, అక్టోబర్ 16, (సిరి న్యూస్):**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పెద్ద శంకరంపేట మాధవ్ నగర్ కాలనీలో దుర్గామాత అమ్మవారికి శుక్రవారం మహిళలు సామూహిక హారతి ఇచ్చారు. పెద్ద శంకరం పేట పట్టణంతో పాటు ఆయా గ్రామాల్లో ప్రజలు మహిళలు భక్తి శ్రద్ధలతో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను వైభవంగా జరుపు కుంటున్నారు.

# భూ తగాదాల పరిష్కారానికి భూ రీసర్వే



- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**నర్సాపూర్ అక్టోబర్ 16 ( సిరి న్యూస్)**

భూ తగాదాల పరిష్కారానికి భూమి రీసర్వే కార్యక్రమం శుక్రవారం మండలంలోని తుల్జరంపేట, రామచంద్రపూర్ గ్రామాలలో భూ రీసర్వే గ్రామసభ నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ... భూ రికార్డులను ప్రక్షాళన చేసి ఏలాంటి భూ తగాదాలు లేకుండా ఉండేందుకే భూ రీసర్వే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు.భూ సమస్యల నమస్కారానికి గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభలకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని రిసర్వేకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి ల్యాండ్ సర్వే కిషన్, నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ,నర్సాపూర్ తహసిల్దార్ శ్రీనివాస్ , రెవెన్యూ అధికారులు,సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గౌలిదొడ్డిలో ఐదేళ్ల బాలుడు అదృశ్యం!

- -ఆచూకీ కోసం గాలిస్తున్న గచ్చిబౌలి పోలీసులు

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 16 (సిరి న్యూస్):**



గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌలిదొడ్డిలో ఐదేళ్ల బాలుడు అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం.. రెణుక అనే మహిళ కుమారుడు గురు (5) అక్టోబర్ 16న ఉదయం సుమారు 8 గంటల సమయంలో ఇంటి వద్ద ఆడుకుంటూ అకస్మాత్తుగా కనిపించకుండా పోయాడు. కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో తల్లి గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో క్రైమ్ నంబర్ 1866/2026 కింద బీఎన్ఎస్ సెక్షన్ 137(2) ప్రకారం కేసు నమోదు చేసిన పోలీసులు బాలుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. బాలుడు గురు ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌లో లేదా గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# ఇందిరమ్మ ఇల్లు, బతుకమ్మ మెట్లను ప్రారంభించిన నిర్మల జగ్గారెడ్డి



**సదాశివపేట. అక్టోబర్ 16. (సిరిన్యూస్)**

సదాశివపేట మండలంలో రేజింతల్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మరియు బతుకమ్మ మెట్లు ప్రారంభోత్సవంలో పాల్గొన్న టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్న ప్రజా ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తూ,ఇరిగేషన్ శాఖ ద్వారా బతుకమ్మ పండుగ దృష్టిలో పెట్టుకొని బతుకమ్మ మెట్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు, బ్లాక్ అధ్యక్షుడు సిద్దన్న, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ గడీల ఆశిరెడ్డి, ఉప సర్పంచ్ అశోక్, మండల నాయకులు మధుకర్ రెడ్డి, శ్రీనివాస్ , విష్ణువర్ధన్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి,బసవరాజ్, నవీన్, అశోక్, గోపాల్, గ్రామ పెద్దలు గడీల కిష్టారెడ్డి , రాఘవేందర్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు బుచ్చయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బతుకమ్మ కానుకగా సొంత నిధులతో చీరలు పంపిణీ



- సుమారు 1200 మంది మహిళలకు....
- ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా

**శివంపేట్ అక్టోబర్ 16 ( సిరి న్యూస్ )**

బతుకమ్మ పండుగను పురస్కరించుకొని శివ్వంపేట మండల కేంద్రంలో తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తన సొంత నిధులతో సుమారు 1200 మహిళలకు చీరలను పంపిణీ చేశారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు చీరలను కానుకగా అందించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళల పట్ల తన అభిమానాన్ని చాటుకుంటూ, పండుగ వేడుకల్లో భాగంగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివంపేట సర్పంచ్ రాజపేట వెంకటేశ్వర్,ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేశం, మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, గ్రామ పంచాయతీ పాలక వర్గం మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు, తదితరులు చీరల పంపిణి లో పాల్గొన్నారు.

# నందిగామలో ఘనంగా గౌడ హాస్టల్ ప్రారంభం





- ముఖ్యతిథులుగా పొన్నం ప్రభాకర్, టిపిసిసి అధ్యక్షుడులు మహేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్
- విద్యార్థులకు మెరుగైన వసతి, భోజన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం

**పటాన్‌చెరు, అక్టోబర్ 16(సిరి న్యూస్):**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామంలో నూతనంగా నిర్మించిన గౌడ హాస్టల్ భవనాన్ని శుక్రవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే గౌడ కుల
విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు మెరుగైన వసతి, భోజన సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ఉన్నత చదువులు చదివేందుకు ఇలాంటి వసతి గృహాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. నూతన హాస్టల్ భవనం అందుబాటులోకి రావడంతో విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను కొనసాగించే అవకాశం కలుగుతుందని అన్నారు. విద్యార్థులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నందిగామ గ్రామ సర్పంచ్ విక్రమ్ గౌడ్, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న సింధు ఆదర్శ్ రెడ్డి



**రామచంద్రపురం, అక్టోబర్ 16 (సిరి న్యూస్):**

శేరిలింగంపల్లి నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎం.ఐ.జీ. కాలనీలో నిర్వహించిన దేవి నవరాత్రి ఉత్సవాల్లో మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత మాజీ వార్డు సభ్యురాలు సరిత నివాసంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, అనంతరం ఓల్డ్ ఎం.ఐ.జీ. కాలనీలో ఫోర్త్ బ్యాచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సింధు ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ.. దేవి నవరాత్రులు చెడుపై మంచి సాధించిన విజయానికి, స్త్రీశక్తి వైభవానికి ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో ఆరాధించడం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనమని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలు కాలనీవాసుల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొంటూ, ఉత్సవాలను నిర్వహిస్తున్న నిర్వాహకులకు, కాలనీవాసులకు శుభాకాంక్షలు తెలిపారు.

# పారిశుధ్య కార్మిక మహిళలకు దసరా కానుకలు

- పీఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ.. పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం,అక్టోబర్ 16 (సిరి న్యూస్):**

దసరా పండుగ సందర్భంగా పీఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీఎంసీ అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని రామచంద్రాపురం, భారతి నగర్ డివిజన్లకు చెందిన పారిశుధ్య కార్మిక మహిళలకు చిరుకానుకలు పంపిణీ చేశారు. రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీలోని పీఎన్ ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్మిక మహిళలకు దసరా కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమించే పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. పండుగ వేళ వారిని గౌరవిస్తూ చిరుకానుకలు అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. పారిశుధ్య కార్మిక మహిళలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.



# గీతంలో ఘనంగా దండియా ఉత్సవం

- 'శుభారంభ్ 2026' పేరిట గర్బా, దండియా నృత్యాలు.. విద్యార్థుల సందడి

**పటాన్‌చెరు, అక్టోబర్ 16 (సిరి న్యూస్):**

హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని 'శుభారంభ్ 2026' పేరిట శుక్రవారం ఘనంగా దండియా వేడుకలు నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణలో వేలాది మంది విద్యార్థులు పాల్గొని గర్బా, దండియా నృత్యాలతో సందడి చేశారు. కళాకృతి విద్యార్థి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు స్త్రీశక్తికి, పర్యావరణ సామరస్యానికి, తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలతో ప్రారంభమయ్యాయి. అనంతరం సంగీతం, గర్బా, దండియా నృత్యాలతో విశ్వవిద్యాలయ ప్రాంగణం సందడిగా మారింది. ఈ ఉత్సవాలు వివిధ విద్యా విభాగాలకు చెందిన విద్యార్థులను ఒకచోట చేర్చి వారిలో ఐక్యత, స్నేహభావాన్ని పెంపొందించాయి. సాంస్కృతిక సంప్రదాయాలను చాటిచెబుతూ విద్యార్థులకు ఆనందాన్ని, మధుర జ్ఞాపకాలను అందించాయి.



# పోషణ మేళాలో ప్రథమ బహుమతి సాధించిన



- తూప్రాన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల

**తూప్రాన్ అక్టోబర్ 16 సిరి న్యూస్**

తూప్రాన్ మున్సిపల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రథమ స్థానం దక్కింది జిల్లా స్థాయిలో నిర్వహించిన పోషణ మేళాలో తూప్రాన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ స్థానాన్ని సాధించింది. పోషకాహారం ప్రాముఖ్యత సమతుల్య ఆహారం ఆరోగ్యకరమైన జీవనశైలిపై కళాశాల ఏర్పాటు చేసిన ప్రదర్శనకు ప్రథమ బహుమతి లభించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రభావతి ప్రథమ బహుమతిని అందుకున్నారు. ఈ ఘనత సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం కళాశాల సమష్టి కృషికి నిదర్శనమని విద్యార్థుల్లో పోషకాహారంపై అవగాహన పెంపొందించడానికి పోషణ మేళా ఎంతగానో దోహదపడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో క్రీడలు కీలకం

- చదువుతోపాటు క్రీడలకూ ప్రాధాన్యత ఇవ్వాలి: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఘనంగా ముగిసిన అండర్-17 రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలు

**పటాన్‌చెరు, అక్టోబర్ 16 (సిరి న్యూస్):**



ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మైత్రి మైదానంలో రెండు రోజులుగా నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 బాలబాలికల రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలు శుక్రవారం సాయంత్రం ఘనంగా ముగిశాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు పోటీల్లో తమ ప్రతిభను చాటుకున్నారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతోపాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఓటముల నుంచి పాఠాలు నేర్చుకుంటూ లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని తెలిపారు. పోటీల నిర్వహణకు తన సొంత నిధులతో సహకరించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వర్ నాయక్, మైత్రి క్లబ్ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి తదితరులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.